76809 94755 www.rajadhanivartalu.com rajadhanivartalu rajadhaniv RNI No. APTEL 2015/ 66622 స్థాపితం : 2015 Postal Regd No: GTR/84/2016-18

'రాజధాని వార్తలు' పేపర్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి
94406 62699
76809 94755
www.rajadhanivartalu.com

# రాజధాని వార్తలు

Voice of Voiceless

మంగళగిరి, తెనాలిలో పనిచేయుటకు విలేకరులు కావలెను. సంప్రదించండి
రాజధాని వార్తలు
94406 62699
76809 94755
www.rajadhanivartalu.com

అమరావతి సంపుటి : 3 సంచిక 41, పేజీలు 4 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు వార పత్రిక సోమవారం 2 - ఆదివారం 8 జూలై, 2018

వివరాలు 2లో...

రెండో పెళ్లికి కారణం : రేణూ దేశాయ్

వివరాలు 2లో...

ఆశా వర్కర్లకు గౌరవ వేతనం : సీఎం

వివరాలు 3లో...

చదువుకు వయస్సుతో పనేంటి...

వివరాలు 4లో...

స్నేహమెంత మధురం

## గతం తవ్వుకోవడం కాదు..

# సమస్యలపై దృష్టి పెట్టండి



**ఎన్‌డీఏ ప్రభుత్వం ఇందిరాగాంధీ ఎమర్జెన్సీపై రభస చేస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్‌కూడా గాంధీ మహాత్ముడిన హత్య చేసిన విషయంపై చర్చించాలని పట్టుబడుతోంది. అయితే ప్రజలు మాత్రం వీరికి అధికారం కట్టబెట్టింది ఇందుకేనా అని వాపోతున్నారు.**

**రాజధాని డెస్క్ :** ప్రజలకు ఏం చేసాము ? ఇంకా ఏం చేయాలనుకుంటున్నాము అనే విషయాలపై కేంద్ర ప్రభుత్వం మాట్లాడటం మానేసి ఎప్పుడో విధించిన అత్యవసరపరిస్థితిపై విమర్శలు గుప్పిస్తూ రాద్ధాంతాలు చేయడానికి విలువైన కాలాన్ని వెచ్చిస్తోంది. ఇలా కాలయాపన చేసి ప్రజల్లో విభజనతో ఎన్నికల్లో విజయం సాధించాలన్నది దాని ఎత్తుగడ కావచ్చు. 1975 జూన్ 25న ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితి విధించారు. 43 ఏళ్ల తర్వాత దీనిపై బీజేపీ మంత్రులు నానా రభస చేస్తున్నారు. కాంగ్రెస్ అధికారం కోసం తప్పులు చేయలేదని ఎవరూ అనుకోవడం లేదు. కాని 60 ఏళ్ల పాలన కంటే ఇప్పటి నాలుగేళ్ల పాలన అత్యంత దారుణంగా ఉందనేది సత్యం. ప్రజలంతా అప్రకటిత ఎమర్జెన్సీలో ఉన్నామన్న భావననుంచి అధికార పార్టీ తప్పించలేక పోతోంది. ప్రజలు భావ స్వాతంత్ర హక్కును కోల్పోయారు. ప్రభుత్వం పై విమర్శలు కురిపిస్తే దేశ వ్యతిరేకులంటూ ముద్రవేయడంతో పాటు జైళ్లకు తరలించడానికి కూడా వెనుతీయడం లేదు. బీజేపీ అనుబంధ సంస్థలైన ఏబీవీపీ, ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్‌దళ్ , హందూ మతోన్మాద శక్తులు పెచ్చరిల్లి, మైనార్టీ, దళితులు, బీసీలపై మారణకాండ సృష్టిస్తున్నా చేతలుడిగి చూడటం తప్ప కేంద్రం ఏమీ చేయలేకపోతోంది. ఈ పరిస్థితుల్లో ఇన్నేళ్లుగా లేని ఎమర్జెన్సీ విధించిన సంవత్సరాన్ని, తేదీని గుర్తుపెట్టుకొని మరీ రభస చేస్తోంది. ఇదే సమయంలో కాంగ్రెస్‌కూడా గాంధీ మహాత్ముడిన హత్య చేసిన విషయంపై చర్చించాలని పట్టుబడుతోంది. అయితే ప్రజలు మాత్రం వీరికి అధికారం కట్టబెట్టింది ఇందుకేనా అని వాపోతున్నారు.

మహిళలు, బాలికలపై ఈ ప్రభుత్వ హయాంలో జరుగుతున్న అత్యాచారాలకు, అందునా అధికారపార్టీ ఎమ్మెల్యేలకు అధికశాతం ఈ కేసుల్లో నిందితులుగా ఉండటంతో భారతీయ జనతాపార్టీని బలత్కార్ పార్టీగా సోషల్ మీడియా ఎద్దేవా చేస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఎన్నడో నలభై ఐదేళ్ల క్రితం నాటి ఎమర్జెన్సీపై ఎందుకు నోరుపారేసుకుంటుందో దేవుడికే ఎరుక. ప్రధానిగా మోడీ అధికారం చేపట్టిన ఏడాదిలోపే బీజేపీ కురువృద్ధుడు అద్వానీ మాట్లాడుతూ దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్న వాటిని ప్రధాని, మంత్రులు మర్చిపోయి, ప్రజలకోసం వెచ్చిచాల్సిన విలువైన సమయాన్ని పసలేని వాదనలతో పొద్దుపుచ్చడం న్యాయమా ? ఎంతో హుందావ్యక్తిత్వం గల రాజకీయ నాయకుడిగి గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ జైట్లీ కూడా అడ్డదిడ్డంగా మాట్లాడగలగడం పదవీబాధ్యతలు చేపట్టిన తర్వాతే తెలుస్తుంది. ప్రస్తుతం

- మిగతా 2 లో

## మారువేషంలో మోడీ



1975, జూన్ 25.. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ దేశంలో అత్యవసర పరిస్థితిని విధించిన రోజు. ప్రతిపక్ష పార్టీల నాయకులను ఆమె జైల్లో పెట్టిస్తున్నారు. అరెస్టుల నుంచి తప్పించుకోవడానికి కొంతమంది మారువేషాల్లో తిరిగారు. ఇంకొందరు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. రాష్ట్రీయ స్వయం సేవక్(ఆరెస్సెస్) లాంటి సంస్థలను కూడా నిషేధించారు. వాటిల్లో పనిచేసే వాళ్లను అరెస్టు చేశారు. కానీ, ఆరెస్సెసలో ప్రచారక్‌గా పనిచేస్తున్న ఓ 25 ఏళ్ల కుర్రాడు మాత్రం జైలు శిక్ష నుంచి తప్పించుకున్నాడు.ఆయనే.. ఇప్పటి మన ప్రధాని మోడీ. సిక్కులా వేషం మార్చి 'సర్దార్ నరేంద్ర సింగ్ మోడీ'గా మారిపోయారు. జార్జ్ ఫెర్నాండెజ్ సన్యాసిలా వేశం మార్చి సురక్షిత ప్రాంతాల్లో తలదాచుకున్నారు.

ఒక నివేదిక ప్రకారం.. ఎమర్జెన్సీ సమయంలో నిషేధంలోని సాహిత్యాన్ని మోడీ ఢిల్లీకి తీసుకెళ్లి అరెస్టయిన జనసంఘ్ నేతలకు అందించేవారు. అప్పట్లో పెద్ద నాయకుల మధ్య మోడీ ఒక అనుసంధాన కర్తలా పనిచేసేవారు. ప్రకాశ్ అనే మారుపేరుతోనూ తిరిగేవారు. ఎమర్జెన్సీ ఎత్తివేసే సమయానికి ఆరెస్సెస్‌లో మోడీ పేరు మార్మోగిపోయింది.ఎమర్జెన్సీ విధించి 43 ఏళ్లు అవుతున్న సందర్భంగా ముంబైలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న మోడీ మాట్లాడుతూ 'ఎమర్జెన్సీ నాటి చీకటి రోజులను భారత్ గుర్తు చేసుకుంటోంది. ఆ సమయంలో ఎన్నో విద్యాసంస్థలు నాశనమయ్యాయి. ప్రజల్లో భయాందోళన నెలకొంది. ప్రజలే కాదు.. ఆలోచనలు, కళాత్మక స్వేచ్ఛ బందీ అయ్యింది. ఎంతోమంది నాయకులను జైల్లో పెట్టిన సంఘటన నాకు గుర్తుంది. అందులో బీజేపీ నాయకులూ ఉన్నారు.' అని చెప్పారు. అంతబాధను వ్యక్తం చేసే మోడీ యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్‌ను మార్చి, విద్యను కాషాయీకరణకు ఎలా పాల్పడుతున్నారు?



పొలం పనులు ప్రారంభించిన రైతును, కాడి ఎద్దులను పలకరిస్తున్న పక్షులు

## కడప ఉక్కు ఉద్యమానికి అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ మద్దతు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల రాజకీయాలకు ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టడం మంచిది కాదని, కడప ఉక్కు ఫ్యాక్టరి ఏర్పాటుకు సాకులు చెప్తూ జాప్యం చేయడం మంచిది కాదని, ఉద్యమానికి మద్దతు తెలుపుతూ అమరావతి వెల్ఫేర్ కౌన్సిల్ చైర్మన్ హుస్సేన్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు ఎం.ఎస్.ఎన్ మూర్తి ప్రకటన విడుదల చేశారు. ఉద్యమాలు చేస్తేనే హామీలు నెరవేర్చడం సరికాదని అలా అయితే రాష్ట్రాలలో ఉద్యమాలు తప్పు ఇంక ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేయలేరని. దీనికి నేటి ఆంధ్రప్రదేశ్ పరిస్థితి అద్దంపడుతుందని వారు తెలియజేశారు. ఆనాడు విశాఖలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు దేశ రాజధానిని కుదిపేసేంతగా ఆంధ్రులు తీవ్రమయిన ఉద్యమం చేశారు. ఈనాడు కూడా ఉక్కు పరిశ్రమ ఏర్పాటుపై తీవ్రస్థాయిలో ఉద్యమం చేస్తూ, ధర్నాలు, మానవహారాలు, నిరాహారదీక్షలతో అన్ని వర్గాల ప్రజలు ఆందోళనలు చేయడం ఆనాటి పరిస్థితిని మళ్ళి గుర్తు చేస్తుంది. విభాజిత ఆంధ్రప్రదేశ్ కు విద్య, వైద్య, మౌలిక సదుపాయాలు సరైన రితిలో ఏర్పాటు చేసుకునేందుకు తక్షణం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో వ్యవహరించి. భావితరాలకు అద్భుత రాజధానిని అందించాలని వారిరువురు ఆకాంక్షించారు. ఉక్కు పరిశ్రమ స్థాపించిన తర్వాత విశాఖలో జరిగిన అభివృద్ధిని గమనించి అయినా, నేటి ప్రజాప్రతినిధులు కడపను అభివృద్ధి పరిచే దిశగా ఉక్కు పరిశ్రమ స్థాపనకై పోరాటం చేయాలని వారు ఆశిస్తున్నారు.




## టీటీడీలో 142 మంది పదవీ విరమణ

### పెరగనున్న పని ఒత్తిడి



**రాజధాని ప్రతినిధి,తిరుపతి :** తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో శనివారం 142 మంది ఒకేసారి పదవీ విరమణ చేయనున్నారు. ఇప్పటి వరకు వీరు నిర్వర్తించిన విధుల భారం.. మిగతా ఉద్యోగులపై పడనుంది. తిరుమల శ్రీవారి ఆలయంతోపాటు దేశవ్యాప్తంగా విలీన ఆలయాల నిర్వహణ బాధ్యతలను టీటీడీ చూస్తోంది. నాలుగేళ్ల కిందట పది వేల మంది ఉద్యోగులు విధులు నిర్వర్తించేవారు. ప్రతినెలా జరిగే పదవీ విరమణలతో ఈ సంఖ్య 8 వేలకు పడిపోయింది. ఇలా పదవీ విరమణ చేసిన రెండు వేల మంది స్థానంలో కొత్తగా నియామకాలు చేపట్టలేదు. దీంతో ఉన్న సిబ్బందిపై పని భారం పెరిగింది. ఒత్తిడి నేపథ్యంలో కొందరు అనారోగ్యాలకు గురవుతున్నారు. ఇంకొందరు షుగర్‌తో ఇబ్బంది పడుతున్నారు. టీటీడీలో కొత్తగా నియామకాలు చేపడితేనే ప్రస్తుత ఉద్యోగులకు పనిభారం నుంచి ఉపశమనం లభించనుంది. ఈ దిశగా టీటీడీ ప్రతిపాదనలను రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించినట్లు సమాచారం. అయితే, రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆమోదం లభించలేదని తెలిసింది. కాగా, టీటీడీలో 12 వేల మంది కాంట్రాక్టు కార్మికులు

- మిగతా 2 లో

## ఏపీ పోలీస్ బాస్‌గా ఆర్పీ ఠాకూర్

- డీజీపీగా ఉత్తర్వులు వెలువరించిన చంద్రబాబు సర్కారు
- ప్రస్తుతం ఏసీబీ డీజీగా ఉన్న ఠాకూర్
- 1986 బ్యాచ్ అధికారి ఠాకూర్



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆంధ్రప్రదేశ్ కొత్త డీజీపీగా ఆర్పీ ఠాకూర్ నియమితులయ్యారు. ఈమేరకు శనివారం ఉదయం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. శనివారం డీజీపీ మాలకొండయ్య పదవీ విరమణ చేశారు. దీంతో కొత్త డీజీపీ కోసం సీఎం చంద్రబాబు కసరత్తు చేసి చివరకు ఠాకూర్‌ను డీజీపీగా ఖరారు చేశారు. ప్రస్తుతం ఏసీబీ డీజీగా ఆర్పీ ఠాకూర్ ఉన్నారు. ఠాకూర్ వచ్చాక అవినీతి అధికారుల భరతం పట్టారు. దీంతో డీజీపీగా ఠాకూర్ నియమించేంది అనుమానమే అని సవాంగ్‌కే అవకాశం ఉందని మొదట ప్రచారం జరిగింది. డీజీపీ ఎంపికపై చంద్రబాబుతో అధికారులు భేటీ అయ్యారు. ఆ తరువాత ఎంపికపై చంద్రబాబు అన్ని కోణాల్లోనూ కసరత్తు చేసి చివరకు ఠాకూర్ వైపు మొగ్గు చూపారు.

1986 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఆర్.పి. ఠాకూర్ పూర్తి పేరు రామ్ ప్రవేశ్ ఠాకూర్. 1961 జూలై న జన్మించిన ఠాకూర్ ఐఐటీ కాన్పూర్‌లో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ చదివారు. ఠాకూర్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పలు ప్రాంతాల్లో కీలక బాధ్యతలు నిర్వహించిన ఆయన 1986 డిసెంబర్ 15న ఐపీఎస్ అధికారిగా బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని జాతీయ పోలీసు అకాడమీలో అదనపు ఎస్పీగా ఠాకూర్ తొలి నియామకం జరిగింది. అనంతరం గుంటూరు, వరంగల్ జిల్లాల్లో ఏఎస్పీగా, అలాగే పశ్చిమగోదావరి, కడప, క ృష్ణా, వరంగల్ జిల్లాల ఎస్పీలుగా ఠాకూర్ బాధ్యతలు నిర్వహించారు. జోనల్ హైదరాబాద్ డీసీపీగా, అనంతపురం, చిత్తూరు జిల్లాల

- మిగతా 2 లో

## సీఎం రమేష్ దీక్ష విరమణ

### నిమ్మరసం ఇచ్చిన చంద్రబాబు
### మీ దీక్షలు చరిత్రలో నిలిచిపోతాయన్న సీఎం



**కడప :** కడప ఉక్కు ప్లాంట్ కోసం ఆమరణ దీక్ష చేపట్టిన టీడీపీ రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్ తో ముఖ్యమంత్రి చంద్రబాబు దీక్షను విరమింపజేశారు. నిమ్మరసం ఇచ్చి రమేష్, బీటెక్ రవిల దీక్షలను విరమింపజేశారు. అనంతరం ఇద్దరికీ శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, స్టీల్ ప్లాంట్ కోసం దీక్షను చేపట్టిన సీఎం రమేష్, బీటెక్ రవిలను అభినందించారు. మీరు చేపట్టిన దీక్ష యావత్ దేశం దృష్టిని ఆకర్షించిందని చెప్పారు. మీ దీక్షలు వృథాగా పోవని... కడప ఉక్కు ఫ్యాక్టరీ మీ వల్లే వచ్చిందనే విషయం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఉక్కు ఫ్యాక్టరీ కోసం మన పోరాటం ఇంతటితో ఆగిపోలేదని... అందరం సంఘటితమై, ప్లాంట్ ను సాధించేంత వరకు పోరాటం కొనసాగిద్దామని పిలుపు నిచ్చారు.

తల్లి దండ్రుల కలలు నెరవేర్చండి

- 4లో



# రాజధాని వార్తలు కలం

## మేడిపండు భారత్

భారతదేశం వేదభూమి, ఇక్కడ స్త్రీలను దేవతలుగా పూజిస్తారని అంటారు గాని నిజానికి జరిగేది వేరు.. ఇలా మహిళలను పూజించని దేశాల్లో ఎటువంటి బాదరబందీలు లేకుండా ఉన్నత విద్యను అభ్యసించి స్వయంశక్తిపై గౌరవంగా జీవిస్తుంటే మన దేశంలో మాత్రం మహిళలను కామం కళ్లతోనే చూస్తున్నారు. అందుకు ఉదాహరణే థామ్సన్ రాయటర్స్ ఫౌండేషన్ నివేదిక. మహిళలు భయంకర పరిస్థితులను ఎదురుర్కొంటున్న తొలి నాలుగు దేశాలలో భారత్ అగ్రస్థానంలో నిలబడటం ఇక్కడ మహిళలు, పిల్లల భద్రతలేని జీవితాలకు నిదర్శనగా నిలుస్తున్నాయి. లిబియా, మయన్మార్ రెండు, మూడు స్థానాల్లో ఉండగా, నైజీరియా, రష్యా సంయుక్తగా ఐదో స్థానంలో ఉన్నాయి. ఆ తర్వాత స్థానాల్లో పిలిఫ్ఫైన్స్, ఆఫ్ఘనిస్థాన్, థాయ్‌లాండ్, నేపాల్, బంగ్లాదేశ్, పాకిస్థాన్ ఉన్నాయని ఆ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత్, లిబియా, మయన్మార్‌లో మహిళల అక్రమ రవాణా, బలవంతపు పెళ్లిళ్లు, వ్యభిచార గృహాలకు అమ్మేసే ఘటనలు ఎక్కువగా జరుగుతున్నట్లు సర్వేలో స్పష్టమైంది. థామ్సన్ రాయటర్స్ ఫౌండేషన్ ప్రపంచ వ్యాప్తంగా మార్చి 26 నుంచి మే 4 వరకు యూరప్, ఆఫ్రికా, అమెరికా, ఆసియా దేశాలలో నిర్వహించి పోల్ సర్వే ఫలితాలను సంస్థ విడుదల చేసింది. ఈ సంస్థ మహిళా సంబంధిత అంశాలపై 550 మంది నిపుణుల అభిప్రాయాలు ఆన్‌లైన్‌లో సేకరించగా, మహిళలకు భారత్ అత్యంత ప్రమాదకర దేశంగా ఉందనే విషయం వెల్లడైంది. మహిళలను అనేక దేశాలు వ్యాపార దృష్టితో చూస్తున్నాయని సర్వేలో తేలింది. ప్రతి 10 మంది మహిళలు, బాలికలలో కనీసం ఏడుగురు బాధితులు ఉన్నట్లు పోల్ సర్వే వెల్లడించింది. ప్రపంచ వ్యాప్తంగా 40 మిలియన్ల మంది మహిళలు, బాలికలు అసాంఘిక కార్యకలాపాల్లోకి నెట్టబడినట్లు తేలింది. దీని ద్వారా మహిళ అక్రమ రవాణాదారులు 150 బిలియన్ డాలర్ల లాభాన్ని ఆర్జిస్తున్నారని యూనైటెడ్ నేషన్స్, రైట్స్ గ్రూప్ వాక్ ఫ్రీ ఫౌండేషన్ సంస్థ పేర్కొంది. సామాజిక, ఆర్థిక, నేపథ్యంలో అక్రమ రవాణా, వ్యభిచారంలోకి నెట్టబడుతున్నారని చారిటీ ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ ప్రతినిధి క్రిస్టా హైడెన్ షార్పే వివరిస్తున్నారు. భారత్‌లో మహిళలు, బాలికలకు అక్రమ రవాణాదారుల నుంచి పెను ప్రమాదమే పొంచి ఉంది. దేశంలో వారిని ద్వితీయ శ్రేణి పౌరులుగానే గుర్తింన్నారు. 2016లో మహిళల అక్రమ రవాణాపై 15 వేల కేసులు నమోదయ్యాయి. అక్రమ రవాణా అయిన వారిలో సగం మంది 18 ఏళ్ల వయస్సున్న బాలికలే ఉన్నారు. వీరందరినీ సెక్స్ వర్కర్స్‌గానూ, ఇంటి పనివారిగానూ విక్రయించినట్లు తేలింది. ప్రపంచ దేశాలలో మహిళల అక్రమ రవాణా ప్రధాన సమస్యగా ఉంది. మధ్య ఆసియాలోని భారత్‌లో బాధితులు అత్యంత ప్రమాదకర పరిస్థితులలో ఉన్నట్లు తన పరిశీలనలో తేలినట్లు ఇండియన్ యాంటీ ట్రాఫికింగ్ చారిటీ రెస్క్యూ ఫౌండేషన్ ప్రతినిధి త్రివేణి ఆచార్య చెబుతున్నారు. కుటుంబాలలో బాలురతో పోల్చితే బాలికలను తల్లిదండ్రులు భారంగా భావించడం, గ్రామీణ ప్రాంతాలకు చెందిన బాలికలకు ఉద్యోగాలు ఇప్పిస్తామని, పెళ్లిళ్లు చేస్తామంటూ మోసంతో అక్రమంగా రవాణా చేస్తున్న ఘటనలు పెద్ద నగరాల్లో జరుగుతున్నాయి. నిజానికి ఈ పరిస్థితుల నుంచి దేశ మహిళలను తప్పిస్తామని, భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వాల్సి కేంద్ర మంత్రులు ఈ నివేదికను తప్పుపడతాన్ని ఏమనుకోవాలి ?




# రెండో పెళ్లికి కారణం : రేణూ దేశాయ్

సింగిల్ పేరెంట్ (భర్త నుంచి విడిపోయి) జీవితం చాలా కష్టంగా ఉంటుంది. పిల్లలకు సంబంధించిన పూర్తి బాధ్యత చూడాల్సి ఉంటుంది. సమాజంలో పిల్లలపై జరుగుతున్న దౌర్జన్యాలను చూస్తే చాలా భయంగా ఉంటుంది. అందుకే ఎక్కువ సార్లు నా పిల్లలను స్కూల్లో వదిలిపెట్టడం లాంటివి చేస్తూ ఉండేదాన్ని.. ఆ మధ్య అనారోగ్యానికి గురయ్యాను. పని ఒత్తిడితో జ్వరం వస్తుందనుకున్నా.. కాని ఎంతకీ తగ్గకపోవడంతో ఆసుపత్రికి వెళ్లా ..వాళ్లు అన్ని పరీక్షలు చేసి ఆటో ఇమ్యూన్ డిసీజ్ అని తేల్చి చెప్పారు. అంటే శరీరంలోని రోగనిరోధక శక్తి శరీరంపై తిరగబడటం, మరొకటి స్లీప్ ఆప్నియా (ఎప్పుడు పడితే అప్పుడు నిద్రరావడం) దీంతో అనేక నెలలపాటు ఆమె ఆసుపత్రి, లేదంటే ఇంట్లో బెడ్ పై ఉండి పోయానని తెలిపారు. దీంతో పిల్లలు చాలా భయపడ్డారని, వారికోసమన్నా బ్రతకాలన్న పట్టుదలతో యోగా, ప్రాణామాయ చేసి కోలుకున్నానన్నారు.



**మమ్మీ.. చచ్చిపోవద్దు**

ఒకరోజు నా కూతురు ఆద్యా స్కూల్ నుంచి వచ్చి బెడ్‌పై ఉన్న నన్ను లేపడానికి ప్రయత్నించింది. ట్యాబెట్లు వేసుకోవడంతో గాఢ నిద్రలో మునిగిపోయాను. నేను ఎంతకు లేవకపోవడంతో ఆద్య భయపడిపోయింది. నా పక్కన కూర్చొని ఏడుస్తూ కనిపించింది. వెంటనే నా ఒడిలోకి చేరి 'ప్లీజ్ మమ్మీ.. నువ్వు చచ్చిపోవద్దు అని ఒకటే ఏడుపు. అలా నా కూతురు ఏడుస్తుంటే గుండె పగిలినంత పనైంది. ఆద్య పరిస్థితి చూసి నాకు ఏడుపు తన్నుకుంటూ వచ్చింది. కానీ నేను ఏడిస్తే పాప భయపడుతుంది అని, ఏడుపు కంట్రోల్ చేసుకొన్నాను. పిల్లలకు భరోసా ఇచ్చేందుకు ప్రయత్నించాను. నేను చచ్చిపోను... నీతోనే ఉంటాను అని వారికి చెప్పడంతో వారికి ధైర్యం కలిగింది. ఆ తర్వాత 'మమ్మీని అంత త్వరగా తీసుకెళ్ళొద్దు! మమ్మీ చచ్చిపోకుండా చూసుకో అని భగవంతుడికి దణ్ణం పెట్టుకో..' అని చెప్పాను.

అలాంటి పరిస్థితుల్లో అంతకు మించి నాకు మరేది తోచలేదు. ఆ తర్వాత ఆద్య దేవుడి ముందు ఎంతసేపు కూర్చుందో నాకు తెలియలేదు. నేనే కాస్త ఓపిక తెచ్చుకుని లేచి వెళ్లి.. 'అసలు నేను చచ్చిపోతానని ఎందుకు అనుకుంటున్నావు? నేను చచ్చిపోతే నీకు పెళ్లి ఎవరు చేస్తారు? నీ పిల్లలను ఎవరు చూస్తారు?' అని చెప్పి ఆద్యలో సంతోషాన్ని నింపాను.

**అకీరా బాధ్యతగా ఉన్నాడు**

అకీరా కొంత మానసికంగా పరిణితి చెందాడు. పరిస్థితులను అర్థం చేసుకొంటాడు. అనారోగ్యం సమయంలో స్కూల్‌కి వెళ్లే ముందు నాతో కాసేపు కూర్చుని మాట్లాడేవాడు. స్కూల్ నుంచి వచ్చాక మాత్రలు వేసుకున్నావా అని అడిగేవాడు. హాస్పిటల్‌కి వెళ్లాల్సిన తేదీలను గుర్తుచేసేవాడు. చెల్లెలిని జాగ్రత్తగా చూసుకునేవాడు అని రేణు దేశాయ్ వెల్లడించింది. ఇలాంటి పరిస్థితుల్లోతోడు కోసం, పిల్లల ఆలనపాలన కోసం మళ్లీ పెళ్లిచేసుకోవాలనుకున్నట్లు ఆమె తెలిపారు. రేణూ జీవితంలో మళ్లీ వసంతం చిగురించాలని కోరుకుందాం..

## స్విస్ బ్యాంకుల్లో కుప్పలతెప్పలుగా నల్లధనం



### 50శాతం పెరుగుదల

**న్యూఢిల్లీ :** విదేశాల నుంచి నల్లధనం తీసుకువచ్చి వందరోజుల్లో ప్రతి భారతీయుడి ఎకౌంట్లో రూ.15 లక్షలు జమ చేస్తామని మోడీ తెలిపి నాలుగేళ్లయినా అతీగతీ లేకపోగా, విదేశీ బ్యాంకుల్లో మాత్రం నల్లధనం కుప్పలు తెప్పలుగా పేరుకుపోతోంది. స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచిన సొమ్ము 2017లో 50 శాతం పెరిగి రూ .7000 కోట్లకు చేరడమే ఇందుకు నిదర్శనం. మూడేళ్లలో స్విస్ బ్యాంకుల్లో నల్లకుబేరులు దాచిన సొమ్ము తగ్గుతూ వస్తున్న క్రమంలో గత ఏడాది ఏకంగా 50 శాతం పెరగడం గమనార్హం. బ్లాక్ మనీ నిరోధంపై కేంద్రం ప్రకటించిన పలు చర్యల నేపథ్యంలో స్విస్ బ్యాంకుల్లో భారతీయులు దాచే మొత్తం పెరిగిందని భావిస్తున్నారు. 2017లో విదేశీ ఖాతాదారులు దాచిన నిధుల మొత్తం గణనీయంగా పెరిగి మొత్తం నిల్వలు రూ 100 లక్ష కోట్లకు పెరిగాయని స్విస్ జాతీయ బ్యాంక్ (ఎస్ఎన్‌బీ) విడుదల చేసిన అధికారిక వార్షిక గణాంకాలు వెల్లడించాయి. 2016లో స్విస్ బ్యాంకుల్లో భారత కుబేరులు దాచిన మొత్తం 45 శాతం ఉందన్న విషయం తెలిసిందే. కాగా నల్లధనంపై భారత్ చేస్తున్న పోరాటానికి సహకరించేలా అవసరమైన సమాచారం అందచేసేందుకు స్విట్జర్లాండ్ నూతన ఒప్పందంపై అంగీకారం తెలిపింది. భారత ప్రభుత్వం నల్లధనంపై ఎంత వరకు చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందో కాలమే చెప్పాలి.

## 11వ పీఆర్సీ కార్యదర్శిగా పాపారావు నియామకం



**రాజధాని ప్రతినిధి, సచివాలయం :** జూన్ 25:11వ పే రివిజన్ కమిషన్ (పీఆర్సీ) కార్యదర్శిగా కెవిఎస్ కెఎస్ పాపారావును నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. పీఆర్సీకి సహకరించేందుకు ప్రభుత్వ అదనపు కార్యదర్శి స్థాయి కలిగిన కార్యదర్శితోపాటు ఇతర సిబ్బందిని మంజూరు చేసినట్లు ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ప్రభుత్వ అదనపు కార్యదర్శి పాపారావుతోపాటు అధికారులు, సిబ్బంది పీఆర్సీతోపాటు ఆర్థిక శాఖలోని ఇతర అంశాలకు సంబంధించిన పనులను కేటాయించినట్లు ఆయన వివరించారు.

## సాంకేతిక అంశాలపై ప్రత్యేక శిక్షణ

SRM UNIVERSITY — AP, Amaravati

- ఎస్ఆర్ఎంలో వచ్చే వేసవిలో ప్రారంభం
- ఎస్ఆర్ఎంను సందర్శించిన ఏపీ ఎన్నార్టీ బృందం

**రాజధాని ప్రతినిధి, నీరుకొండ (మంగళగిరి) :** యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఆధునిక, సాంకేతిక అంశాలపై 2019 నుంచి వేసవి ప్రత్యేక శిక్షణ తరగతులను సంయుక్తంగా నిర్వహించాలని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం, ఏపీ ఎన్నార్టీలు నిర్ణయించినట్లు ప్రొ-వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ డి.నారాయణరావు తెలిపారు. ఎన్నార్టీ బృందం ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయాన్ని సందర్శించి వైస్ చాన్సలర్ నారాయణరావు, అధ్యాపకులతో సమావేశమయ్యారు.

ఆంధ్రప్రదేశ్‌లో పరిశ్రమల ఏర్పాటు, పెట్టుబడులు పెట్టడానికి తరలివచ్చే వాణిజ్యవేత్తల కోసం సమావేశ మందిరాన్ని కూడా నిర్మించడానికి ఎస్ఆర్ఎం సిద్ధంగా ఉందని వీసీ తెలిపారు. ఏపీ ఎన్నార్టీ డైరెక్టర్ శ్రీకృష్ణ మాట్లాడుతూ ప్రవాసాంధ్రులకు వివిధ సేవలనందించడంతో పాటు రాష్ట్రంలో వారు సమకూర్చే పెట్టుబడులను రక్షణ కల్పించాలన్న ఉద్దేశంతోనే ఏపీఎన్నార్టీ సంస్థ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీ ఆర్థిక అభివృద్ధి మండలి డైరెక్టర్ కె.శేషబాబు, ఏపీఎన్నార్టీ అడిషనల్ డైరెక్టర్ పట్టాభి తమ్మారెడ్డి, డాక్టర్ టీజే గౌతమ్ మూల్పారు, విజయ మూల్పూరు, సత్యప్రకాష్ కాశిభట్ల, సీఈవో మేస్లోవా తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీలో 142 మంది పదవీ విరమణ

(మొదటిపేజీ తరువాయి)

వసతి గృహ సముదాయాల పరిశుభ్రత విధులను నిర్వహిస్తున్నారు.

**మోయలేని భారం**

శనివారం పదవీ విరమణ చేసిన 142 మందిలో తిరుమల కల్యాణకట్టలో 30 మంది క్షురకులు, అటెండర్లు, హెల్త్ విభాగం, ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దే గార్డినర్స్, శానిటరీ మేస్త్రీ, స్వీపర్లు, క్యాటరింగ్ సూపర్‌వైజర్లు, ఇంజినీరింగ్ తదితర విభాగాలలోని సూపరింటెండెంట్‌లు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు ఉన్నారు. ఇంజినీరింగ్ విభాగంలో కిందిస్థాయి సిబ్బంది లేకపోవడంతో టెండర్ల ప్రక్రియ, జరిగిన పనులకు వేగవంతంగా బిల్లుల చెల్లింపు వంటి పనుల్లో జాప్యం నెలకొంటోంది. సమర్థులైన అధికారులు పదవీవిరమణ చేయడంతోనూ ఇంజినీరింగ్ విభాగంలో పనులకు ఆటంకం కలుగుతోంది.జనరల్ విభాగంతో పాటు అన్ని విభాగాల్లో అటెండర్లది కీలకపాత్ర. వీరి కొరత టీటీడీ అధికారులను వేధిస్తోంది. ఇక, రిటైర్మెంట్లు జరుగుతూ.. నియామకాలు లేకపోవడంతో పాలనాపరమైన బాధ్యతల నిర్వహణ భారంగా మారుతోంది. ఈ క్రమంలో కొత్త నియామకాలు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం ఇవ్వాలని టీటీడీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యునైటెడ్ ఫ్రంట్ నాయకుడు మల్లారపు నాగార్జున డిమాండు చేశారు.

## సమస్యలపై దృష్టి పెట్టండి

(మొదటిపేజీ తరువాయి)

శాఖ లేని మంత్రులుగా కాంగ్రెస్‌పై తీవ్రంగా మండిపడుతున్నారు. ఇందుకోసం ఫేస్‌బుక్‌లో ఆర్టికల్స్‌ను కూడా పోస్టు చేశారు. 1933లో జర్మనీనాజీ హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకొని ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ విధించారని, మీడియాపై ఉక్కుపాదం మోపారన్నారు. ఆయన చెప్పిందంతా నిజమే కాని అందుకు ప్రతిఫలం ఆవెంటనే వచ్చిన ఎన్నికల్లో పొందారన్న విషయం మరచిపోతే ఎలా ? ఎమర్జెన్సీలో ఆర్ఎస్ఎస్ పోరాడినట్లు ప్రకటించుకోవడాన్ని వామపక్షనాయకుడు సీతారాం ఏచూరి తీవ్రంగా తప్పుపడుతున్నారు. ఆప్పట్లో ఇందిరాగాంధీ ప్రవేశపెట్టిన 20 సూత్రాలను ఆమోదిస్తూ ,పోరాటాల నుంచి వెనక్కు వస్తామంటూ లేఖలు ఇచ్చి జైలు నుంచి బయటపడ్డారని అప్పట్లో ఇందిరకు వ్యతిరేకంగా జైళ్లలో కూడా గొంతు విన్పించింది వామపక్షమేనని ఆయన గుర్తుచేశారు. అంతేకాందు నాలుగేళ్లలో 11 సార్లు పెట్రోలు, డీజిల్ పెంచి, విద్య, వైద్యం, మహిళా శిశుసంక్షేమంపై నిధులు కోత విధించి, 98లక్షల ఉద్యోగాలను ఊడగొట్టిందని విమర్శించడాన్ని ఏ సగటు భారతీయుడు కాదనలేడు. గతం గత: దాని నుంచి పాఠాలు నేర్చుకొని వర్తమాన,భవిశ్యత్ భారతావని కోసం ఏం చేస్తున్నారో ప్రజలు కోరుకుంటున్నారు తప్ప గత తవ్వకాలను ప్రజలు ఆస్వాదించడానికి సిద్ధంగా లేరని కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే మంచిది.

# పరకాల పునరాలోచన!

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** పరకాల ప్రభాకర్.. ఏమి చేస్తున్నారు. మళ్లీ ఏదైనా రాజకీయ పార్టీకు చేరువవుతున్నారా! తెలుగుదేశం పార్టీ గుట్టుమట్టు బీజేపీ చెవిన వేస్తున్నారా! ఏపీ ప్రభుత్వ సలహాదారుగా పరకాల ప్రభాకర్ రాజీనామా చేసిన అనంతరం తెలుగు రాష్ట్రాల్లో మొదలైన చర్చ. అయితే పరకాల మాత్రం.. కేవలం బీజేపీతో టీడీపీ కటీఫ్ చేసుకోవటం.. అదే సమయంలో తన సతీమణి నిర్మలాసీతారామన్ కేంద్రంలో కీలకమైన రక్షణమంత్రి హోదాలో ఉండటమే దీనికి కారణమని ఆనాడే స్పష్టంచేశారు. వాస్తవానికి ఆయన పదవీకాలం జులై మొదటివారంలోనే ముగియనుంది. అయితే.. పరకాల టీడీపీకు ముఖ్యంగా చంద్రబాబు మనసుగెలిచిన వ్యక్తిగానే ప్రచారంలో ఉంది. పైగా రాజకీయ అంశాలపై స్పష్టమైన




ఆలోచన కూడా ఉంది. ప్రస్తుతం టీడీపీ పరిస్థితి కూడా.. గతానికి బిన్నంగా మారింది. కీలకమైన వేళ చంద్రబాబు ఏ ఒక్క అవకాశాన్ని జారవిడుచుకునే సాహసం చేయరనేది గత అనుభవాల నుంచి గుర్తుకు వచ్చే విషయం. అందుకే పరకాలను మరోసారి టీడీపీ అధినేత ప్రభుత్వ సలహాదారుగా బాధ్యతలు చేపట్టమంటూ కోరినట్టు విశ్వసనీయ సమాచారం.

# టీడీపీ నేత వారసుడికి కీలక బాధ్యతలు

**అనంతపురం :** ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. టీడీపీ సరికొత్త వ్యూహాలు సిద్ధం చేస్తోంది. 2019 ఎన్నికలను టార్గెట్‌గా పెట్టుకున్న చంద్రబాబు.. అందుకు అనుగుణంగా పావులు కదుపుతున్నారు. ఇప్పటికే రాజధాని నిర్మాణం, పోలవరం, పట్టిసీమ, రైతు రుణ మాఫీ, చంద్రన్న భీమా వంటి వల్ల ఏపీలో టీడీపీ గ్రాఫ్ బాగా పెరిగిపోయింది. గత ఎన్నికల్లో కలిసి పని చేసిన జనసేన, బీజేపీ ఇప్పుడు వ్యతిరేకం అవడం.. వైసీపీ కుటిల రాజకీయాలకు పాల్పడడం వంటి పరిణామాలతో టీడీపీలో కొంచెం అలజడి మొదలైంది. ఏపీలో ఉన్న అన్ని పార్టీలు టీడీపీని టార్గెట్ చేశాయి. దీంతో ఆ పార్టీ అధినేత చంద్రబాబు కూడా మరింత దూకుడుగా ముందుకెళ్తున్నారు. తాజాగా చంద్రబాబు సూపర్ ప్లాన్‌ను రెడీ చేశారట. టీడీపీకి రాయలసీమలో పట్టు ఉన్న జిల్లాల్లో అనంతపురం ఒకటి. పరిటాల రవి కుటుంబం టీడీపీకి మొదటి నుంచీ అక్కడ అండగా ఉంది. ఆయన మరణానంతరం పరిటాల సునీత పార్టీ బాధ్యతలను తన భుజాలకు ఎత్తుకున్నారు. వీరికి తోడు జేసీ కుటుంబం కూడా టీడీపీలో చేరిపోవడంతో ఆ పార్టీకి జిల్లాలో బాగా కలిసొచ్చింది. 2014లో జరిగిన ఎన్నికల్లో టీడీపీ ఈ జిల్లాలో సత్తా చాటింది. మొత్తం 14 అసెంబ్లీ నియోజకవర్గాలకు గానూ టీడీపీ 12 స్థానాలను కైవశం చేసుకుంది. దీనిని నిలబెట్టుకోవడంతో పాటు, రాయలసీమలోని మిగతా జిల్లాల్లో టీడీపీ ప్రభావం చూపించడంతో పాటు మరో కీలక బాధ్యతను చంద్రబాబు ఓ యువ నేతకు అప్పగించారట. టీడీపీలో హాట్ టాపిక్‌గా మారిన ఈ వార్త ఏపీ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

ఆ యువ నేత ఎవరో కాదు.. పరిటాల రవి-సునీత దంపతుల కుమారుడైన పరిటాల శ్రీరామ్. రాయలసీమ జిల్లాల్లో ఎప్పటి నుంచో ఉన్న ఫ్యాక్షన్‌ను రూపు మాపేందుకు పరిటాల రవి ఎంతో కృషి చేశారు.



ఆఖరికి అదే ఫ్యాక్షన్ వల్ల ఆయన ప్రాణాలు కోల్పోయారు.

ఇప్పుడు ఈ బాధ్యతను ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు పరిటాల శ్రీరామ్‌కు అప్పగించారట. రాయలసీమలో టీడీపీని బలోపేతం చేయడంతో పాటు, ఫ్యాక్షన్‌ను రూపుమాపేందుకు కృషి చేయాలని శ్రీరామ్‌కు చంద్రబాబు చెప్పారట. తన తండ్రి మరణించిన తర్వాత నుంచి తమ కుటుంబానికి అండగా ఉండి, పార్టీలో సుముచిత స్థానం కల్పిస్తున్న చంద్రబాబు మాటను గౌరవించి దీనికి ఓకే చెప్పేశాడట శ్రీరామ్. మరి చంద్రబాబు అప్పగించిన బాధ్యతను శ్రీరామ్ ఏ మేరకు నిర్వర్తిస్తాడో చూడాలి.

## ఏపీ పోలీస్ బాస్‌గా ఆర్పీ ఠాకూర్

(మొదటిపేజీ తరువాయి)

డీఐజీగా బాధ్యతలు చేపట్టారు. ఆపై పాట్నాలోని ఈస్టన్ జోన్ హెడ్ క్వాటర్స్(సీఐఎస్ఎఫ్) డీఐజీగా బాధ్యతలు నిర్వహించారు. ఐజీగా పదోన్నతి పొంది హైదరాబాద్‌లోని డ్రగ్స్ అండ్ కాపీ రైట్స్ డీజీగా బాధ్యతలు చేపట్టారు.

ఏడీజీగా ఉమ్మడి రాష్ట్రంలో కంట్రోలర్ ఆఫ్ లీగల్ మెట్రాలజీ అధిపతిగా బాధ్యతలు నిర్వహించారు. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్ర విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్ డీజీ, ఏడీజీపీ (లా అండ్ ఆర్డర్)గా బాధ్యతలు నిర్వహించారు. 2016 నవంబర్ 19 నుంచి రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ డీజీగా బాధ్యతల నిర్వహిస్తోన్న ఆర్పీ ఠాకూర్ 2003లో ఇండియన్ పోలీసు మెడల్, 2004 లో ఏఎస్ఎస్పీ మెడల్ సాధించారు. పోలీసు శాఖలో విశిష్ట సేవలకు గుర్తింపుగా 2011లో భారత రాష్ట్రపతి మెడల్ పొందారు. ప్రస్తుతం ఏపీ కొత్త డీజీపీగా ఆర్పీ ఠాకూర్‌ను ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

**సీఎంకు ధన్యవాదాలు: ఆర్పీ ఠాకూర్**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీగా నియమించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడకు ఆర్పీ ఠాకూర్ ధన్యవాదాలు తెలిపారు. ఏపీ ప్రజలకు మరింత సేవ చేసే అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఏపీలో సమర్థవంతంగా శాంతిభద్రతలు కాపాడతామని ఆర్పీ ఠాకూర్ తెలిపారు. నేటితో డీజీపీగా మాలకొండయ్య పదవీ విరమణ చేయడంతో ఏపీ కొత్త బాస్‌గా ఆర్పీ ఠాకూర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

**డీజీపీ మాలకొండయ్య పదవీ విరమణ**

ఏపీడీజీపీ మాలకొండయ్య తన పదవికి విరమణ చేశారు. గుంటూరు జిల్లా మంగళగిరి 6వ బెటాలియన్ గ్రౌండ్‌లో పోలీసులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. జులై 1, 1958లో ప్రకాశం జిల్లాలో జన్మించిన మాలకొండయ్య...1985 బ్యాచ్‌కి చెందిన ఐపీఎస్ అధికారి. రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఎస్పీగా, డీజీపీగా చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌గా పని చేశారు. రాష్ట్ర విభజన తర్వాత ఏపీలో ఏసీబీ, డీజీ, ఆర్టీసీ ఎండీ బాధ్యతలు చేపట్టారు.

# ఆశా వర్కర్లకు గౌరవ వేతనం : సీఎం

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఆశా వర్కర్లకు ప్రస్తుతం అందుతున్న పారితోషకాలు కాకుండా నెలకు మరో రూ. 3 వేలు గౌరవ వేతనం ఇస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. శుక్రవారం ఉండవల్లి గ్రీవెన్స్ హాల్‌లో 'ఆశాలకు బాసట 'పేరుతో వారితో ముఖాముఖి నిర్వహించారు. తమకు వేతనాలు చెల్లించాలనే ప్రధాన డిమాండ్‌తో వచ్చే నెల 4 నుంచి ఆశా వర్కర్లు రాష్ట్రవ్యాప్త సమ్మెకు సిద్ధమైన నేపథ్యంలో శుక్రవారం ముఖ్యమంత్రి ఆశా వర్కర్స్ యూనియన్ల నాయకులతో చర్చించి, ఆశా వర్కర్లకు ప్రతినెలా ఫిక్స్‌డ్‌గా రూ 3 వేలు గౌరవ వేతనం ఇస్తామనీ, కేంద్ర ఇచ్చే పారితోషకాలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పారితోషకాలను పెంచి మరో రూ 3 వేలు తగ్గకుండా చెల్లిస్తామని ప్రకటించారు. అంతకు మించి పనిచేస్తే ఇతర పారితోషకాలు కలిపి ఆశాలు గరిష్టంగా రూ 8,600 సంపాదించుకోవచ్చని చెప్పారు. జూలై1 నుంచే గౌరవవేతనం, పారితోషకాల పెంపు అమలులోకి వస్తాయన్నారు. ప్రతి యేటా యూనిఫాం ఇస్తామని, ఎన్టీఆర్ వైద్యసేవ ద్వారా ఆరోగ్య



భద్రత, చంద్రన్న బీమా వంటి ప్రభుత్వ పథకాలన్నీ వారికీ వర్తింపజేస్తామన్నారు. ఆశా వర్కర్లందరికీ స్మార్ట్ ఫోన్లు అందజేసి, అందులోనే యాప్ డౌన్‌లోడ్ చేసి ఇస్తామన్నారు. దీనితో ఇక నుంచి రికార్డులన్నీ ఆన్‌లైన్‌లోనే నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజల ఆరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు పోషకాహారం, పరిశుభ్రత, ఆరోగ్యం వంటి అంశాలపై క్షేత్రస్థాయిలో ఆశా వర్కర్లే అవగాహన కల్పించాలని ముఖ్యమంత్రి అన్నారు. పీహెచ్‌సీ స్థాయిలో ఆరోగ్య ఉప కేంద్రం సేవలందించేలా త్వరలో ప్రపంచ బ్యాంకు ప్రాజెక్టు ప్రారంభిస్తామన్నారు. అర్హులైన ఆశా వర్కర్లకు శిక్షణ ఇచ్చి, 2వ ఏఎన్ఎంలుగా తీసుకుంటామన్నారు. ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య మాట్లాడుతూ ఆశా వర్కర్లు క్షేత్రస్థాయిలో ఆరోగ్య నిపుణులుగా ఎన్నో సేవలందిస్తున్నారని అన్నారు. వైద్యఆరోగ్య శాఖ డైరెక్టర్ అరుణ కుమారి, జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ జెడి వాసుదేవులు, ఇతర వైద్యాధికారులు, వివిధ జిల్లాల నుంచి ఆశా వర్కర్లు సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రూ 3 వేలు గౌరవ వేతనం ఇస్తామని ప్రకటించిన తర్వాత ఆశావర్కర్లు తమకు ఆరు వేలు ఫిక్స్‌డ్ ఇవ్వాలని నినాదాలు చేశారు. దీంతో సిఎం అసహనం వ్యక్తం చేస్తూ ' అన్నీ కలిపి నెలకు ఆరు వేలు రాకుంటే నాకు చెప్పండి ' అంటూ మండిపడ్డారు. ఆ తర్వాత పూనం మాలకొండయ్య ముఖ్యమంత్రి ప్రకటించిన పారితోషకాలను ఆశాలకు వివరించడంతో వారు కాస్త శాంతించారు. దశాబ్దాలుగా వేతనాల కోసం చేసిన పోరాట ఫలితంగానే సీఎం ఆశాలకు రూ 3 వేలు గౌరవ వేతనం, కేంద్రంతోపాటు సమానంగా పారితోషకాలు ప్రకటించారని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పీఎస్‌వి. రత్నం, ప్రధాన కార్యదర్శి కె.ధనలక్ష్మి శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సీఎం ప్రకటనకు హర్షం వ్యక్తం చేశారు. పనిభారం పెరిగి, పారితోషకాలు అందక ఇబ్బంది పడుతున్న పరిస్థితుల్లో జులై 4 నుంచి ఆందోళనకు పిలుపు నిచ్చామని తెలిపారు. ఈ నేపథ్యంలో చర్యలు జరిపి, డిమాండ్లకు ప్రభుత్వం అంగీకరించడం శుభపరిణామమని పేర్కొన్నారు.

# చదువుకు వయస్సుతో పనేంటి...

ఆమె





చదువుకుంటానికి వయస్సుతో సంబంధంలేదని నిరూపించింది కాత్యాయని అనే కేరళ బామ్మగారు.. చుట్టుపక్కల వాళ్లు నవ్వుతారని, పిల్లలు ఏడిపిస్తారని, లేదంటే ఇప్పుడు చదువుకొని ఉద్ధరించేది ఏముంటుందిలే అని నిర్లక్ష్యం చేయలేదు. 96 ఏళ్లకు పలకాబలపం పట్టి అక్షరాలు దిద్ది నాలుగోక్లాసు వరకు వచ్చింది. అంతేకాదు 10 వరకు చదవాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఎందరో వృద్ధులకు , స్ఫూర్తిగా నిలిచింది.

కేరళలోని అలపుంజా జిల్లా చెప్పాడు గ్రామంలోని లక్ష్మీవీడు కాలనీకి చెందిన కాత్యాయని (96) రాష్ట్రంలో అతిపెద్ద వయస్సు విద్యార్థిగా నిలిచారు. కేరళ ప్రభుత్వం అక్షరాస్యతకు పెద్ద పీట వేస్తోంది. దానిలో భాగంగా వయోజన 2018లో అక్షరాస్యత బృందం ఆ గ్రామ పంచాయతీని సందర్శించినప్పుడు ఈ అవ్వ అక్షరాలు నేర్చుకుంటానికి ముందుకొచ్చింది..

ప్రభుత్వం లక్ష్మీవీడు కాలనీని వృద్ధుల కోసం కట్టించింది..కాత్యాయనీ కుమర్తె అమ్మిని అమ్మ (60)వయోజన విద్యా సంస్థ నిర్వహించే లిటరసీ మిషన్ కోర్సులో ఉత్తీర్ణత సాధించింది. ఈ కోర్సు 10వ తరగతి పరీక్షతో సమానం. దీనిని చూసిన కాత్యాయని తాను కూడా చదువుకుంటానంటూ ముందుకొచ్చింది. ఈ ఏడాది 3 తరగతిలో ఉండగా, ప్రస్తుతం కాత్యాయనీ మలయాళం అక్షరాలతోపాటు , లెక్కల్లో హెచ్చవేతలు, భాగాహారాలు నేర్చుకునేందుకు ఎక్కాలు నేర్చుకోవడంలో బిజీగా ఉంది. వయస్సు రీత్యా వయోజన విద్యా కేంద్రానికి రాకుండా ఆమె ఇంటికే బృందంలోని సభ్యురాలు వెళ్లి పాఠాలు చెప్పే అవకాశం కల్పించారు. అక్షర జ్ఞానం పొందడానికి ఎన్ని అడ్డంకులు ఉన్నా ఆమె దీక్షముందు అవన్నీ బలాదూరయ్యాయి. దీంతో ఆ వీధిలోని చాలామంది వృద్ధులు చదువుకుంటానికి ఇప్పుడు ముందుకొస్తున్నారని పంచాయతీ పెద్దలు చెబుతున్నారు. కేరళ ప్రభుత్వం విద్యకు ఎంత ప్రాముఖ్యత ఇస్తోందో ఈ ఘటన మనకు తెలియచేస్తోంది. అక్షరాస్యతా సిబ్బంది కూడా కిందిస్థాయిలో అంతే దీక్షతో పనిచేస్తుంటారు. ఆమె ప్రస్తుతం 3వ తరగతి చదువుతున్నారని అందులో భాగంగా ఇంగ్లీషు నేర్చుకుంటున్నారని వారు వెల్లడించారు. ఇంతేకాదు ఆమెను చూసి ఉత్తేజం పొందిన 30 మంది వృద్ధులు ఇప్పుడు చదువు నేర్చుకుంటున్నారు. వాస్తవానికి కాత్యాయని తండ్రి టీచర్‌గా పనిచేశారు. అయితే ఆమెకు చదువుపై ఆసక్తి లేకపోవడంతో ఆమె తన సోదరితో కలసి చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టి 12 ఏళ్లకే దగ్గర్లోని దేవాలయాల్లో పని చేసేవారు. అప్పుడెప్పుడో మానేసిన విద్యను మళ్లీ ఇన్నాళ్లకు మొదలు పెట్టి ఔరా అనిపిస్తున్నారు.


## కాలమ్

SC.ST.BC. OC విద్యార్థిని/ విద్యార్థులకు

### ఉచిత రెసిడెన్సియల్

ఇంజనీరింగ్ విద్య (B.tech) ఇప్పుడు మన అనంతపురంలో, కర్నూలు, విజయవాడ, గుంటూరు, తిరుపతిలో ఇంజనీరింగ్ చదవాలని ఆశక్తి వుండి ఆర్థికంగా వెనుకబడిన వారికి తెలియజేయండి.

2018 EAMCET రాసినా రాయకపోయిన పరవాలేదు...

B.tech, B.pharmacy, BSC. Nursing, ANM, GNM, M.tech MBA.. Free education

వివరాలకు : కె. ఉదయ్ కుమార్

సెల్ : 7075117721, 8328669269

ముఖ్య గమనిక :

sc, st, bc లకు PES సమస్త ద్వారా స్కాలర్షిప్ సౌకర్యం కూడా కలదు. నో హాస్టల్ ఫీజు నో కాలేజ్ ఫీజు. ఈ సమాచారాన్ని తెలియచేయడం ద్వారా పెద విద్యార్థులకు సహాయం చేయండి.


## 18 నుంచి పార్లమెంటు

- వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారు
- ట్రిపుల్ తలాక్ సహా కీలక బిల్లుల ఆమోదంపై కేంద్రం ఆశాభావం



**న్యూఢిల్లీ :** పార్లమెంటు వర్షాకాల సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. జూలై 18 నుంచి ఆగస్టు 10వ తేదీ వరకూ సమావేశాలు నిర్వ హించాలని పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ నిర్ణయించింది. ఈ సమావేశాల్లో ట్రిపుల్ తలాక్ సహా అనేక బిల్లులకు ఆమోదం పొందాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. వర్షాకాల సమావేశాల్లో 18 సిట్టింగులు ఉంటాయని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి అనంతకుమార్ చెప్పారు. కేంద్ర హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అధ్యక్షతన పార్లమెంటరీ వ్యవహారాల కేబినెట్ కమిటీ సమావేశమైంది. వర్షాకాల సమావేశాల తేదీలపై చర్చించింది. వర్షాకాల సమావేశాలను రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ లాంఛనంగా ప్రారంభిస్తారు. సమావేశం అనంతరం అనంతకుమార్ విలేకరులతో మాట్లాడుతూ తాము ప్రతిపక్షాల మద్దతు, సహకారం కోరుతున్నామన్నారు. చాలా కీలకమైన బిల్లులు ఉన్నాయని, వాటన్నింటినీ ఈ సమావేశాల్లో ఆమోదింపచేసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. ఆరుకు పైగా ఆర్డినెన్స్‌లపై చర్చ చేపట్టాల్సి ఉందన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత అంశాల్లో ట్రిపుల్ తలాక్ బిల్లు ఉన్నదని, దీనికి ఇప్పటికే లోక్‌సభ ఆమోదం తెలుపగా రాజ్యసభలో పెండింగ్‌లో ఉందన్నారు. ఓబీసీలకు సంబంధించిన జాతీయ కమిషన్‌కు రాజ్యాంగ హోదా కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అనంతకుమార్ చెప్పారు. వైద్య విద్యకు సంబంధించిన నేషనల్ కమిషన్ బిల్లు, ట్రాన్స్‌జెండర్ బిల్లులను పార్లమెంటు ముందుంచుతామని తెలిపారు. ఈ నెలాఖరుతో పీజే కురియన్ పదవీకాలంపూర్తి కావస్తుంది. దీంతో రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ ఎన్నికను చేపడతామని అనంతకుమార్ వివరించారు.

# త్వరలో 'ఫ్లెక్స్'



**తిరుపతి సమీపంలో రూ.585 కోట్ల పెట్టుబడులు**

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఎలక్ట్రానిక్ ఉపకరణాల తయారీ రంగంలో ప్రపంచంలోనే అతిపెద్ద కంపెనీలలో ఒకటైన 'ఫ్లెక్స్' (ఫ్లెక్స్‌ట్రానిక్స్) సంస్థ రాష్ట్రంలో భారీఎత్తున పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో, ఐటీ-కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి లోకేశ్‌తోనూ 'ఫ్లెక్స్' సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. తిరుపతి సమీపంలో రూ.585 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సంసిద్ధత వ్యక్తం చేసిన 'ఫ్లెక్స్' ప్రతినిధులు ఈ మేరకు ముఖ్యమంత్రి సమక్షంలో రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖతో అవగాహనా ఒప్పందం చేసుకున్నారు. ఏపీని ఎలక్ట్రానిక్స్, హార్డ్‌వేర్ రంగాలలో అగ్రస్థానాన నిలబెడతామని, పరిశ్రమలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను రాష్ట్రంలో కల్పిస్తున్నామని 'ఫ్లెక్స్' ప్రతినిధులతో ముఖ్యమంత్రి అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్, నీరు దేనికీ లోటు లేదని విస్తారంగా రహదారులు, రైల్వేలైన్ నెట్ వర్క్ ఉందని, పోర్టులు-ఎయిర్ పోర్టులు ఉన్నాయని వెల్లడించారు. రాష్ట్రంలో అమలవుతున్న 'రియల్ టైమ్ గవర్నెన్స్' గురించి, కాగితరహిత పాలన గురించి ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో కోటి ఇళ్లను ఫైబర్ గ్రిడ్ ద్వారా అనుసంధానించి ఒకేసారి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఫ్లెక్స్' గ్లోబర్ ఆపరేషన్స్ ప్రెసిడెంట్ ఫ్రాంక్వా బార్బియర్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్, ఐటీ శాఖ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఐటీ సలహాదారు జేఏ చౌదరి పాల్గొన్నారు.

# వినియోగదారుల హక్కులు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఇండియాలో కొనుగోలుదారుల శక్తి పెరుగుతుంది. ప్రపంచం కుగ్రామం అయిన తరువాత ఆర్థిక వ్యవస్థ కూడా అంతే విస్తరించింది. వినియోగదారులకు ఇప్పుడు కొనుగోలు చేయడానికి ఎన్నో అవకాశాలు. అయినప్పటికీ చాలామంది తాము నష్టపోయామనే అంటుంటారు. హక్కుల గురించి వారికి అవగాహన లేకపోవడమే అనేది నిపుణుల భావన. వినియోగదారుల హక్కులను కాపాడటానికే అంటూ వినియోగదారుల రక్షణ చట్టంను ప్రభుత్వం రూపొందించింది. ఇవి వినియోగదారులకు ఎన్నో హక్కులను తీసుకువచ్చింది. వాటిలో కొన్నిటిని పరిశీలిస్తే..

**నచ్చింది ఎంచుకునే హక్కు**

వినియోగదారులు తమకు నచ్చిన వస్తువు/సేవను సరసమైన ధరలకు ఎంచుకునే హక్కు ఉంది. అలాగే ఎంఆర్‌పీ మీద బేరం సాగించనూ వచ్చు. ఎంఆర్‌పీ అంటే గరిష్ట చిల్లర ధర. దానిని ప్రభుత్వం నిర్ణయించదు. కంపెనీలు మాత్రమే ఆ ధర నిర్ణయిస్తాయి. కాబట్టి నిరభ్యంతరంగా బేరసారాలు సాగించవచ్చు. సాధారణంగా మాల్స్‌లో నిర్ణీత ధరలకే అమ్ముతుంటారు. కానీ ఇతర చోట్ల ఈ బేరసారాలను సాగించేఅవకాశాలు ఎక్కువగా ఉంటాయి. ఎంత తగ్గినా లాభపడినట్లే కదా!

**రక్షణ హక్కు**

నిజానికి వినియోగదారుల ప్రాణ, ఆస్తి రక్షణ కోసం ఉద్దేశించినది ఇది. ఆరోగ్య సంరక్షణ, ఫార్మాస్యూటికల్, ఫుడ్ ప్రాసెసింగ్ కంపెనీలు చేసే ప్రచారం వల్ల మోసపోయి ఆరోగ్యాలు పోగొట్టుకున్న వారి రక్షణకు ఉద్దేశించినది ఇది. అయితే దీన్ని సరిగ్గా వినియోగించిన/అమలు చేసిన దాఖలాలు చాలా స్వల్పమనే చెప్పాలి.

**సమాచార హక్కు**

ఉత్పత్తి నాణ్యత, పరిమాణం, స్వచ్ఛత, ప్రమాణాలు, ధర, అమ్మకం తర్వాత సేవలు తదితర అంశాలను తెలుసుకునే అవకాశం వినియోగదారులకు అందించే హక్కు ఇది. లేబులింగ్ సరిగా లేకపోవడం దగ్గర నుంచి తమకు సరైన సమాధానం లభించలేదనిపిస్తే ఫిర్యాదు చేయవచ్చు.


# రాజధాని క్లాసిఫైడ్స్

## నివాస ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ :9440662699

**రాయపూడి**
రాజధాని ప్రాంతంలోని రాయపూడి గ్రామ పరిధిలో 500, 1000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్:9440662699

## ఇతరములు

**తుళ్ళూరు**
ఎస్.ఎమ్(స్టైల్ ఫర్ మెన్) ట్రైలర్స్
ఫోన్ 9440307123

వెంకటపాలెం
సాయిలాస్య రియల్ఎస్టేట్ & ఫైనాన్స్ కన్సెల్టెన్సీ, గాదె నాగేశ్వరరావు
ఫోన్ : 951515393

**మందడం**
ఎస్.ఆర్.కె. గ్రాండ్ రెస్టారెంట్
ఫోన్ : 9553023388

**వెలగపూడి**
సాయి గణేష్ ట్రేడర్స్: నిర్మాణ రంగానికిసిమెంట్, స్టీలు, పైపులు, పెయింట్‌లు అమ్మబడును.
ఫోన్ : 9640811333

**రాయపూడి**
చంద్రిక ట్రేడర్స్ నిర్మాణ రంగానికి సిమెంట్, స్టీలు,పైపులు అమ్మబడును.
ఫోన్ : 9908073516

**రాయపూడి**
రియల్ఎస్టేట్ క్రయ,విక్రయాలకు సంప్రదించడం న్యూసింగపూర్ రియల్ ఎస్టేట్
ఫోన్ : 9848442436

**రాయపూడి**
కాకతీయ ఫుడ్ కోర్ట్
ఫోన్ 9848021898

## షాప్స్

**తుళ్ళూరు**
రేమాండ్స్‌ట్రైలర్స్
ఫోన్ : 9492470426

**రాయపూడి**
వర్షిత ఫోటోస్టాట్
ఫోన్ : 9985853188

**తుళ్ళూరు**
వైభవ్ డ్రస్సెస్
ఫోన్ : 9848407935

**తుళ్ళూరు**
రాజా గోల్డ్ కవరింగ్
ఫోన్ : 9581500500

**తుళ్ళూరు**
శ్రీసాయి జ్యూయలరీ వర్క్స్
ఫోన్ :9247171083

**రాయపూడి**
ఖాజా ఖాదర్ రైస్ స్టోర్స్
ఫోన్ : 9603990791

## హస్పటల్స్

**విజయవాడ**
ఆంధ్ర హస్పటల్, డా॥శ్రీమన్నారాయణ
ఫోన్ : 9177219900

**విజయవాడ**
ఇంధిరారావు మెడికేర్ (సెంటర్)
ఫోన్ : 9440421580

**విజయవాడ**
న్యూఫేస్ కీనిక్ , డా॥మేహబూబ్
ఫోన్ : 9849122788

**విజయవాడ**
అష్రఫ్ మెటర్నిటీ & ఇ,ఎన్‌టి డా॥ రెహమాన్
ఫోన్: 0866-2475087

**విజయవాడ**
శ్రీమానస సైకియాట్రిక్ డా॥ అయోధ్య ఆర్.కె
ఫోన్:0866-2436647

విశాఖపట్నం
చింతలూరు ఆయుర్వేద డా॥ విశ్వనాథ్
ఫోన్ :90329 90138

## వాణిజ్య ప్లాట్లు

**నవులూరు**
రాజధాని ప్రాంతంలోని నవులూరు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

**ఐనవోలు**
రాజధాని ప్రాంతంలోని ఐనవోలు గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9908244333

నీరుకొండ
రాజధాని ప్రాంతంలోని నీరుకొండ గ్రామ పరిధిలో 500, 1000, 2000 గజముల ప్లాట్లు కావలెను
ఫోన్ : 9440662699

## విద్యా సంస్థలు

ఐనవోలు
విఐటీ-ఏపీ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2370444

నీరుకొండ
ఎస్ఆర్ఎమ్ యూనివర్శిసిటీ
ఫోన్ :0863 2343000

గమనిక : క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటన దారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

\- మేనేజర్

ప్రకటనలకు సంప్రదించండి 9493170689


# చరిత్రకారుడు నశీర్ అహమ్మద్ విన్నూత ప్రయత్నం


Great INDIAN FREEDOM FIGHTERS
The hero of 1857 war of Independence on whose head the British rulers declared a reward of Rs.50,000 to catch him alive or dead.
MOULVI AHMADULLAH SHAH
(1787-1858)

Great INDIAN FREEDOM FIGHTERS
The queen of Oudh who fought against the British forces and drove them away from Lucknow territory and ruled for a period of 10 months in the First war of Independence of 1857.
BEGUM HAZRAT MAHAL
(1830-1879)

AZAD HOUSE OF PUBLICATIONS
Source: " THE IMMORTALS " By Syed Naseer Ahamed - 9440241727

Great INDIAN FREEDOM FIGHTERS
The Commander-in-chief of First War of Indian Independence who established 'Greater Administrative Council' on the lines of a federal setup in 1857.
MOHAMMAD BAKHT KHAN
(- 1859)

Great INDIAN FREEDOM FIGHTERS
The Moulvi of Hyderabad who led the army of the common people against British and Nizam armies in Hyderabad in 1857 and deported to Andaman by British.
MOULVI SYED ALLAVUDDIN
(-1884)

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** మాతృభూమి విముక్తి పోరాటంలో పాల్గొని అపూర్వ త్యాగాలు, అసమాన ధైర్యసాహసాలు ప్రదర్శిస్తూ ఆంగ్లేయులతో పోరాడిన భారత స్వాతంత్ర్య సమరయోధులను ప్రస్తుత తరానికి తేలిగ్గా పరిచయం చేయడానికి తాడేపల్లి మండలం ఉండవల్లి గ్రామానికి చెందిన ప్రముఖ చరిత్రకారుడు శ్రీ సయ్యద్ నశీర్ అహమ్మద్ 'నేమ్ స్టిక్కర్స్' ప్రచారం ప్రారంభించారు. ఈ 'నేమ్ స్టిక్కర్స్' ప్రచురణ, పంపిణి తదితర వివరాలను పత్రికాప్రతినిధులకు వివరించారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న విస్మృత యోధుల చరిత్రలను పిల్లలకు తెలిగ్గా తెలియజెప్పేందుకు విద్యార్థులు తమ పాఠ్యపుస్తకాల అట్టల మీద అతికించుకునే 'నేమ్ స్టిక్కర్స్'ను ఎన్నుకున్నట్టుగా శ్రీ నశీర్ చెప్పారు. ఈమేరకు రంగుల్లో ప్రచురిస్తున్న 'నేమ్ స్టిక్కర్స్' పిల్లలను బాగా ఆకర్షిస్తాయని, ప్రతి రోజు విద్యార్థి తన పుస్తకంగాని, నోట్ బుక్ గాని తీసినప్పుడల్లా 'నేమ్ స్టిక్కర్'లో పొందుపర్చిన స్వాతంత్ర్య సమరయోధుని చిత్రం చూడటం, ఆయన గురించిన సమాచారం అప్రయత్నాంగానే తెలుసుకోవటం జరుగుతుందని ఆయన చెప్పారు. ఈ 'నేమ్ స్టిక్కర్స్' ప్రయత్నం వలన స్వాతంత్ర్య సమరయోధుల సాహసం - త్యాగనిరతి, ప్రత్యేకతలు విద్యార్థి మాత్రమే తెలుసుకోవడం కాకుండా ఆ విద్యార్థి సహాధ్యాయి. ఆ విద్యార్థి కుటుంబ సభ్యులు కూడా తెలుసుకోగలుగుతారని ఆయన అన్నారు. ఈ నేమ్ స్టిక్కర్స్ మీద 24 మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రాలను, సమాచారాన్ని పొందుపర్చామని ఆయన తెలిపారు. ఈ వినూత్న నేమ్ స్టిక్కర్స్'ను మిత్రుల, సంస్థల సహకారంతో పది లక్షలకు పైగా ప్రచురించి విద్యార్థులకు చిరుకానుకగా అందించాలని సంకల్పించామని, పాఠశాలలు పున:ప్రారంకావడం వలన సమయం తక్కువగా ఉన్నందున, ఇతర పలు కారణాల వలన లక్ష్యాన్ని చేరుకోలేక పోయామన్నారు. ప్రస్తుతానికి తాము రెండు లక్షల నేమ్ స్టిక్కర్స్‌ను ప్రచురించి కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు 200పైగా పట్టణాలకు పంపడానికి మంగళవారం నుండి పంపిణీ ప్రారంభించామని శ్రీ నశీర్ అహమ్మద్ చెప్పారు. ఈ వినూత్న ప్రయోగం నచ్చిన ఇతర రాష్ట్రాల సామాజిక సేవా, విద్యా సంస్థలు, వ్యక్తులు నేమ్ స్టిక్కర్స్ ప్రచురణకు ముందుకు వస్తున్నారని, వారు స్వయంగా నేమ్ స్టిక్కర్స్‌కు ముద్రించుకొడానికి వీలుగా మా వద్ద ఉన్న నేమ్ స్టిక్కర్స్ 'ఓపన్ ఫైల్స్'ను కోరినవారికి పంపుతున్నామని శ్రీ నశీర్ తెలిపారు. ఈ బృహత్తర కార్యక్రమంలో తనకు ఆర్థికంగా-హార్థికంగా సహకరించిన వారికి శ్రీ సయ్యద్ నశీర్ అహమ్మద్ ధన్యవాదాలు తెలిపారు.

## 5న సామూహిక గృహప్రవేశాలు



**రాజధాని ప్రతినిధి, అమరావతి :** జూలై 5న ఏపీలో పక్కా ఇళ్ల పండుగ జరుగనుంది. ఇళ్ల నిర్మాణంలో భారీ లక్ష్యాన్ని పెట్టుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఆ దిశగానే పనులు పూర్తి చేస్తుండగా, జూలై 5న 3 లక్షల ఇళ్లకు ఒకేసారి సామూహిక గృహ ప్రవేశాలు చేపట్టనుంది. గతేడాది గాంధీ జయంతి సందర్భంగా లక్ష ఇళ్లకు సామూహిక గృహప్రవేశాలు చేయగా..తాజాగా 12,755 గ్రామాల్లో నిర్మాతమైన 3 లక్షల ఇళ్లను ప్రారంభించనుంది. ఇక ఎన్నికల నాటికి మరో 6 లక్షల ఇళ్లను నిర్మించనుంది.

# విలీనంతో విజయం

- టెలికం, బ్యాంకింగ్ రంగాల్లో ఏకమవుతున్న సంస్థలు
- ఎఫ్‌ఎసీజీ తదితర సంస్థల చూపూ అటు వైపే
- ఆన్‌లైన్ మార్కెట్లోనూ ఇదే తీరు
- ప్రతికూల పరిస్థితుల్లో వ్యాపార రక్షణకు ఇదే మార్గమన్న అభిప్రాయాలు



**న్యూఢిల్లీ :** భారతీయ వ్యాపార రంగంలో ఇప్పుడు కార్పొరేట్లు ఓ మంత్రాన్ని జపిస్తున్నారు. అదే విలీన మంత్రం. ప్రతికూల పరిస్థితుల్లోనూ నిలదొక్కుకోవాలంటే విలీనం మంచి మార్గమన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. టెలికం. బ్యాంకింగ్ సంస్థల్లో విలీనాలు జోరుగా సాగుతుండగా, ఎఫ్ఎంసీజీ తదితర రంగాల చూపూ అటు వైపే లాగుతున్నది. దేశీయ టెలికం రంగంలోనైతే ఏకీకృత భావాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ముకేశ్ అంబానీ నేతృత్వంలోని సంచలన 4జీ టెలికం సంస్థ రిలయన్స్ జియో రాకతో విలీనాలు ఊపందుకున్నాయని చెప్పవచ్చు. ఉచిత ఇంటర్నెట్, కాల్స్‌తో అరంగేట్రం చేసిన జియో.. భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్, ఐడియా వంటి సంస్థల ఆదాయానికి గండి కొట్టగా, రిలయన్స్ కమ్యూనికేషన్స్, టాటా టెలీసర్వీసెస్, ఎయిర్‌సెల్, టెలీనార్ తదితర సంస్థల మూసివేత కష్టాలకూ కారణమైందంటే అతిశయోక్తి కాదు. భారతీ ఎయిర్‌టెల్‌లో టెలీనార్ ఇప్పటికే కలిసిపోగా, టాటా టెలీసర్వీసెస్ సైతం తమ కన్జ్యూమర్ వ్యాపారాన్ని ఎయిర్‌టెల్ చేతుల్లోనే పెట్టింది. ఎయిర్‌సెల్‌ను కూడా ఎయిర్‌టెల్ హస్తగతం చేసుకోగా, దేశీయ టెలికం రంగంలో తన అధిపత్యానికి జియోతో వచ్చిన ముప్పును తప్పించుకోవడానికే ఇతర సంస్థలను తనతో ఐక్యం చేసుకుంటున్నది. ఇక ఐడియా సెల్యులార్, వొడాఫోన్ ఇండియా కూడా విలీనమవుతున్న విషయం తెలిసిందే. ఈ విలీనానంతర సంస్థ భారతీయ టెలికం రంగంలోనే అతిపెద్దదిగా అవతరించనున్న సంగతి విదితమే. మరోవైపు తమ్ముడు అనిల్ అంబానీ నాయకత్వంలోని రిలయన్స్ కమ్యూనికేషన్స్ ఆస్తులను జియో కొనుగోలు చేస్తున్నది. ఇకపోతే బ్యాంకింగ్ రంగంలోనూ విలీనాలు జోరుగా సాగుతుండగా, ప్రభుత్వ రంగ బ్యాంకింగ్ దిగ్గజం ఎస్‌బీఐలో దాని ఐదు అనుబంధ సంస్థలు నిరుడు విలీనమైన విషయం తెలిసిందే. భారతీయ మహిళా బ్యాంక్ సైతం విలీనమైపోగా, ఐఎన్‌జీ వైశ్యా బ్యాంక్‌ను కొటక్ మహీంద్రా బ్యాంక్ దక్కించుకున్నది. మొండి బకాయిలు (నిరర్థక ఆస్తులు లేదా ఎన్‌పీఏ) బ్యాంకుల ఉనికినే ప్రశ్నార్థకం చేస్తున్న నేపథ్యంలో విలీనాలు మంచివేనన్న అభిప్రాయాన్ని ప్రభుత్వం సైతం వెలిబుచ్చుతున్నది. దీంతో మరికొన్ని ప్రభుత్వ రంగ బ్యాంకులనూ ఒక్కటి చేయాలన్న ఆలోచనతో ముందుకెళుతున్నది. ఎఫ్ఎంసీజీ రంగంలోనూ దిగ్గజ సంస్థలు ఒక గొడుగు కిందికి వస్తున్నాయి. కిశోర్ బియాని నేతృత్వంలోని ఫ్యూచర్ గ్రూప్, భారతీ ఎంటర్‌ప్రైజెస్‌కు చెందిన భారతీ రిటైల్ ఇప్పటికే కలిపోయిన సంగతి తెలిసిందే. బాబా రాందేవ్ నాయకత్వంలోని పతంజలి సంస్థ నుంచి గట్టి పోటీ ఎదురవుతున్న క్రమంలో ఎఫ్ఎంసీజీ రంగం కూడా విలీనాల దిశగానే అడుగులు వేస్తుండటం గమనార్హం. ఇక అటు ఆన్‌లైన్ మార్కెట్‌లోనూ భారీ విలీనాలు, కొనుగోళ్లు చోటుచేసుకుంటుండగా, ఇటీవల ఫ్లిప్‌కార్ట్‌ను వాల్‌మార్ట్ తన గుప్పిట్లోకి తీసుకోవటాన్ని అంతా చూశాం. అమెజాన్‌కు చెక్ పెట్టేందుకు ఇది ఎంతగానో దోహదపడుతుందని వాల్‌మార్ట్ భావిస్తున్నది. ఆ మధ్య సత్యం కంప్యూటర్స్‌ను టెక్ మహీంద్రా కొనగా, కెయిర్న్ ఇండియాను వేదాంత ఒడిసిపట్టుకున్నది. అప్పుల్లో కూరుకుపోయిన సంస్థల కొనుగోళ్లూ భారీగానే జరుగుతుండా, స్టీల్, పవర్ సంస్థల్లో ఈ తరహా విలీనాలు ఎక్కువగా తలెత్తుతున్నాయి. ఇలా మొత్తానికిప్పుడు భారతీయ వ్యాపార రంగం కన్సాలిడేషన్ మూడ్‌లో కదలాడుతున్నది. బలమైన ప్రత్యర్థిని ఢీ కొట్టాలన్నా.. ప్రతికూల పరిస్థితులను జయించాలన్నా విలీన సూత్రాన్నే కార్పొరేట్లు అవలంభిస్తున్నారు.

**ఐడియా-వొడాఫోన్‌కు డీవోటీ బ్రేకులు**

ఐడియా సెల్యూలార్, వొడాఫోన్ ఇండియా మెగా విలీనానికి టెలికం శాఖ (డీవోటీ) రూపంలో బ్రేకులు పడుతున్నాయి. ఈ నెలాఖరుకల్లా విలీన ప్రక్రియ ముగిసిపోతుందనుకున్న తరుణంలో డీవోటీ నుంచి బకాయిల నోటీసులు అందే అవకాశాలు కనిపిస్తున్నాయి. వన్-టైమ్ స్పెక్ట్రమ్ చార్జీల (వోటీఎస్‌సీ)కు సంబంధించి దాదాపు రూ.4,700 కోట్ల బకాయిలు వొడాఫోన్ నుంచి రావాలని డీవోటీ వర్గాలు చెబుతున్నాయి. 2015లో వొడాఫోన్ తూర్పు, వొడాఫోన్ దక్షిణ, వొడాఫోన్ సెల్యూలార్, వొడాఫోన్ డిజిలింక్‌లు వొడాఫోన్ మొబైల్ సర్వీసెస్‌లో కలసిపోయి వొడాఫోన్ ఇండియాగా అవతరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే రూ.6,678 కోట్ల వోటీఎస్‌సీ బకాయిలను చెలించాలని వొడాఫోన్‌ను డీవోటీ కోరగా, దీనిపై సంస్థ సుప్రీం కోర్టుకెక్కింది. సుప్రీం ఆదేశాలతో అనుబంధ సంస్థల విలీనం కోసం రూ. 2,000 కోట్లను వొడాఫోన్ చెల్లించింది. ఇప్పుడు ఐడియాతో విలీనమవుతున్నందున ఆ మిగతా బకాయిల మొత్తాన్ని తీర్చాలని, లేదంటే బ్యాంక్ పూచీకత్తునైనా ఇవ్వాలని వొడాఫోన్‌కు డీవోటీ నోటీసులు పంపించే పనిలో నిమగ్నమైంది. ఈ మేరకు సంబంధిత వర్గాలు పీటీఐకి తెలిపాయి. ఐడియా సెల్యూలార్ నుంచి సుమారు రూ.2,100 కోట్ల వోటీఎస్‌సీ బకాయిలను రాబట్టేందుకు డీవోటీ ప్రయత్నాలు చేస్తున్న విషయం తెలిసిందే.

# స్నేహమెంత మధురం

**(మహానటి సావిత్రి- మద్దాలి సుశీల మైత్రీ బంధం**

మల్లెకన్నా తెల్లనిది..
తేనెకన్నాతియ్యనిది..స్నేహమే...
దాని పరిమళం జీవితాంతం ఉంటుంది.. నిజమైన స్నేహం గురించి ఎంత చెప్పుకున్నా తనివితీరదు. అలాంటి కోవలోదే మహానటి సావిత్రి-మద్దాలి సుశీల స్నేహం.. మద్దాలి సుశీల సినీ, టీవీ, రేడియో, రంగస్థలంలోనే కాకుండా, హరికథా కథకురాలిగా కూడా ప్రసిద్దురాలు. ఆరేళ్ల నుంచే భరతనాట్య కళాకారిణిగా ప్రదర్శనలు ఇచ్చిన ఆమె ఇప్పటికీ హరికథా కథకురాలిగా కళామతల్లికి సేవ చేస్తూనే ఉన్నారు.రాధాకృష్ణ, కమలమ్మ కమతం, నీడ ,హై ..హై నాయకా, నెలవంక , మూడుముళ్లు, అత్తారిళ్లు, సంసారబంధం వంటి 32 సినిమాలలో నటించారు. చిన్నప్పుడే 8 రూపాయలకు రేడియోలో పిల్లల ప్రొగ్రాం చేసిన ఆమె రామకోటి శివరామక్షేత్రం నుంచి మధుర కధానిధి, విజయవాడ రోటరీక్లబ్ నుంచి 'కళా రత్న', మిలీనియం కళాభారతి నుంచి 'అభినయ శిరోమణి' వంటి బిరుదులు అందుకోగా, హరికథా పితామహుడు ఆదిభట్ల నారాయణ దాసు వారి సంస్థ నుంచి 'హరికథా సరస్వతి' బిరుదు అందుకున్నారు. ఇప్పటికీ కుర్చీలో కూర్చొని అయినా హరికథ చెబుతుంటానని 82ఏళ్ల సుశీల ఉత్సాహంగా తెలిపారు.ఈ తరానికి హరికథ గురించి తెలియకపోవడం విచారమని అందులో భక్తి,ముక్తి, రక్తి, హాస్యం, వంటి నవరసాలు ఉంటాయన్నారు. మహానటి సావిత్రి స్నేహం గురించి అడగగానే చిన్నప్పటి ఆనందం క్షణాల్లో ఆమె కళ్లలోకి ప్రవహించింది. **రాజధాని వార్తలు ఎడిటర్‌తో సుశీల ఇంటర్వ్యూ..**

**సావిత్రిగారు మీకు ఎప్పటి నుంచి తెలుసు ?**

చాలా చిన్నప్పటి నుంచి అంటే ఐదేళ్ల నుంచి మేము స్నేహితులం. కొన్ని ఫోటోలు ఉన్నాయి.

**మీరిద్దరు ఎక్కడ నాట్యం నేర్చుకున్నారు ?**

పగలు స్కూలుకు వెళుతూ, సాయంత్రం వేళ శిష్టా పూర్ణయ్య శాస్త్రి గారి వద్ద నాట్యం నేర్చుకునే వాళ్లం.నేను మొదట నేర్చుకోవడం ప్రారంభించడంతో భంగిమలు ఎలా చేయాలో నేను సావిత్రికి నేర్పిస్తూ ఉండేదాన్ని.

**మీ స్కూలు గురించి చెప్పండి?**

సావిత్రి ఏలూరు రోడ్డులోని స్కూలులో చదివేది. నేనేమో సత్యనారాయణపురంలో చదివేదాన్ని ఆరోజులో చిన్న పలక, బలపం, చిన్న నీళ్ల సీసా, తుడుచుకుంటానికి చిన్న గుడ్డ తీసుకుని వెళ్ళేవాళ్ళం.

**స్కూలు, డాన్స్ రెండు ఎలా నేర్చుకున్నారు ?**

చదువుకుంటూనే డాన్స్ నేర్చుకుని ప్రోగ్రామ్స్ చేశేవాళ్లం. శాస్త్రి గారు ఊరికి వెళ్లటంతో అరుణోదయనాట్యమండలి వారు మా డాన్స్‌ను చూసి, శిక్షణ ఇస్తామన్నారు. అక్కడ సుంకర కనకారావు ద్వారా, కోట సుబ్రమణ్య శాస్త్రి గారు మాకు వారం వారం నృత్యం నేర్పేవారు.

**సావిత్రి గారి కుటుంబం గురించి చెప్పండి ?**

గుంటూరు జిల్లా చిర్రావూరు గ్రామంలో నిస్సంకర గురవయ్య, సుభద్ర దంపతులకు సావిత్రి జన్మించింది. సావిత్రి జన్మించిన 6 నెలలకే తండ్రి పోయారు. తల్లి, అక్క మారుతితో సావిత్రి చిర్రావూరులోనే ఉండేవారు. అన్నీ తల్లే చూసుకునేది, పేదరికం అనుభవించారు. మొదటి కుమారుడు పుట్టి చనిపోయాడు. మేనత్త పేరును సావిత్రికి



మద్దాలి సుశీల - మహానటి సావిత్రి చిన్న నాటి ఫొటో (ఎడమ నుంచి కుడికి)

పెట్టారు.

**విజయవాడకు సావిత్రి ఎలా వచ్చారు ?**

సావిత్రి తల్లికి కుడి చేతి వేళ్ళు లేకపోయినా కాయ కష్టం చేసి కూతుళ్లిద్దరిని సాకేది. కుటుంబ పోషణ భారం అవటంతో సావిత్రి పెద్దమ్మ దుర్గాంబ చొరవతో విజయవాడ వచ్చారు. ఏలూరు రోడ్డులోని మసీదు సందులో ఒక చిన్న ఇంట్లో అద్దెకు ఉండేవారు. ఇక్కడ ఉన్నప్పుడే డాన్స్ స్కూలులో సావిత్రి చేరింది.

**అక్క మారుతి గురించి చెప్పండి ?**

సావిత్రి అక్కపేరు మారుతి విజయవాడ ఏలూరు రోడ్డులో ఉండగా తన పెద్దమ్మ దుర్గాంబ మారుతిని పెంచుకుంటానని తీసుకుని వెళ్లింది. అక్కమీద ఉన్న ప్రేమ, మమకారంతో సావిత్రి దిగులుగా ఉండటంతో పెద్దమ్మ అందరినీ మొగల్‌రాజపురంలోని తమ ఇంటికి తీసుకుని వెళ్లింది.

**సావిత్రి వారి పెద్దనాన్న ఇంటికి వెళ్లిన తరువాత డాన్స్ ప్రాక్టీసు ఎలా జరిగేది ?**

మా ఇంట్లో నాకు, వాళ్ళింట్లో సావిత్రికి గాంధీనగర్‌లోని పూర్ణానంద సత్రంలో రోజు సాయంత్రం రిహార్సెల్‌కు వెళ్లటానికి రిక్షా చార్జీకి డబ్బులు ఇచ్చేవాళ్లు. మేము ఇద్దరము కలిసి నడిచో, లేక కొన్ని చోట్ల బల్లకట్టు దాటి, ఒక్కొసారి రిక్షా ఎక్కేవాళ్లం. మనుషులు లాగే ఆ రిక్షాలను చూసి వాళ్లపై ఎనలేని జాలి పడేది. రిక్షా ఎక్కకుండానే వారికి రిక్షా డబ్బులు ఇచ్చి నడచి పోదాం అనేది పప్పుచారు, ఉప్పుచాప అంటూ నడిచివెళ్లి డాన్స్ ప్రాక్టీసు చేసే వాళ్లం. సావిత్రికి కొబ్బరి లౌజు ఉండలంటే చాలా ఇష్టం. ఆరోజుల్లో ఒక కాణికి రెండు వచ్చేవి.

**సావిత్రి వ్యక్తిత్వం గురించి చెప్పండి ?**

చాలా దయగలది. కష్టాలు తెలిసిన వ్యక్తి ఆరోజుల్లోనే కాళ్లు లేని బిచ్చగాళ్లను చూసి తన రిక్షా కోసం తెచ్చుకున్న చార్జీ డబ్బులను ఇచ్చేసి, మనకు కాళ్లున్నాయి. కదా నడచి వెళ్దాం అనేది.

**సావిత్రి అక్క మారుతి, పెదనాన్న వెంకటరామయ్య చౌదరి ఇప్పుడెక్కడ ఉన్నారు?**

అప్పట్లో మద్రాసు ఉండేవారు.

**సావిత్రి ఇంటి ఆర్థిక పరిస్థితి ఏమిటి ?**

పేదరికం అనుభవించింది. తర్వాత ఆమె పెద్దనాన్న చూసేవారు.

**సినీ హీరోయిన్‌గా మారాక పరిస్థితి ఏంటి ?**

టాప్ హీరోయిన్ అయ్యాక కట్టిన చీర కట్టకుండా, ఖరీదైన చీరలు కట్టింది. ఒక్కోచీర రూ.25,000 ఉండేది.1958లో హబీబుల్లా రోడ్డులో (మద్రాసు )ఇంద్రభవనం లాంటి ఇల్లు కట్టించింది. ఇంట్లోనే స్విమ్మింగ్ పూల్, 16 ఎం.ఎం సినిమా ధియేటర్ ఉండేవి. తన సినిమాలు తానే చూసేది. బంగారు గొలుసులు, మెట్టెలు, వజ్రాలు ఎన్నో కొంది. లెక్క పెట్టటానికి సమయం లేనంత డబ్బు సంపాదించింది. ఒకసారి మద్రాసు వెళ్లినప్పుడు ఆమె వైభవం చూసే అవకాశం మాకు కలిగింది.

**ఆమె చలన చిత్ర ప్రస్థానం గురించి మీ అభిప్రాయమేంటి ?**

సావిత్రి చలనచిత్ర సామ్రాజ్య మహారాణి, కళలరాశి, కలలరాణి, సౌందర్య శిఖామణి. కళలరాశి, నటనకు భాష్యం చెప్పింది. నటీశిరోమణి, మహానటి , కలైమామణి, నడిగయార్ తిలగం బిరుదులు పొందింది.

**సావిత్రి మద్రాసు ఎప్పుడు వెళ్లారు?**

13/14 ఏళ్లప్పుడు ఆమె పెదినాన్న వెంకట్రామయ్య చౌదరి మద్రాసు తీసుకువెళ్లారు..

**మీ పెళ్లికి సావిత్రి వచ్చిందా?**

> **మరచి పోలేని ఘటన ఏమిటి ?**
>
> 1964, మార్చి 6న హైదరాబాదులోని రవీంద్ర భారతిలో కాసు బ్రహ్మానందరెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆంధ్రమహిళా మండలి సారధ్యంలో గజారోహణం చేశారు. (ఏనుగు అంబారీలో ఊరేగించడం) వీధుల్లో పౌరులు, అభిమానులు, బారులు తీరారు. బాణాసంచాలు, తారాజువ్వలు ఆకాశంలో వీర విహారం చేశాయి. ప్రజలు పుష్పవర్షం కురిపించారు. తర్వాత ఎన్నో సన్మానాలు, రజతోత్సవాలు, శతదినోత్సవాలు జరిగాయి.




రాలేదు. బిజీకదా ..కుదిరి ఉండకపోవచ్చు.

**పెళ్లైన తరువాత విజయవాడ వచ్చిందా ?**

సావిత్రి పెళ్లైన తరువాత విజయవాడ వచ్చి హోటల్లో ఉండేది. కబురు చేస్తే మేమే వెళ్లి కలిసే వాళ్లం.

**మీరు సావిత్రి కలిసి ఏదైనా సినిమాలో నటించారా?**

> **సావిత్రి ప్రత్యేకత ఏంటి?**
>
> కళ్లతో మాట్లాడుతుంది. నవరసభావాలు కళ్లతోనే అభినయించింది. సావిత్రి కళ్లతో కావ్యాలను సృష్టిస్తుందని దర్శకుడు గుత్తా రామినీడు, గాత్ర భాషతోనే గాక నేత్రభాష సావిత్రికి తెలుసని డా.సి.నారాయణ రెడ్డి ప్రశంసించారు.

అదొక్కటే తీరని కోరికగా మిగిలింది. ఎన్టీఆర్ , జగ్గయ్య, నిర్మల, మిక్కిలినేని, నాగభూషణంలతో కలిసి నాటకాలు వేశాం.

**సావిత్రి పెళ్లి ఎప్పుడు జరిగింది ?**

1956 లో పెళ్లి జరిగింది. ఆమె పెదనాన్న ,ఎన్టీఆర్, ఏఎన్ఆర్, అందరూ జెమిని గణేషన్‌తో పెళ్లి వద్దన్నారు. పెద్దగొడవ జరిగింది.

**ఆపై మీతో టచ్‌లో ఉందా ?**

సినిమా శత దినోత్సవాలకు పిలిచేది.. మేమూ వెళ్లేవాళ్లం

**సావిత్రి మనస్సెలాంటిది ?**

ఆమెకు ముక్కుమీద కోపం ..అలా అని ఎక్కువసేపు ఉండదు. చాలా ఫ్రెండ్లీగా ఉంటుంది. ఒకసారి మానుకొండ గ్రామంలో రాధాకృష్ణ ప్రోగ్రాంకి వెళ్లినప్పుడు అక్కడ పిల్లలు మీలో రాధ ఎవరూ కృష్ణ ఎవరు అని చర్చించిచుకుంటూ తెల్లగా ఉన్న నన్ను రాధ అని, చామన ఛాయగా ఉన్న సావిత్రిని కృష్ణుడని అనగా కోపమొచ్చి ఎప్పుడు తన ప్రక్క కూర్చొవద్దని ప్రక్కకు వెళ్లింది. తర్వాత తన తప్పును తెలుసుకుని మళ్లీ ఎప్పుడు అలా చేయనని చెప్పి జామకాయను కాకి ఎంగిలి చేసి నాకు ఇచ్చింది.

**సావిత్రి పెదనాన్న ఏం చేసేవారు ?**

గోగినేని సుబ్బనాయుడు దగ్గర డ్రైవర్‌గా ఉండేవారు.

**సావిత్రి సూపర్‌స్టార్ అయ్యాక మీతో మాట్లాడేదా?**

ఆమె చాలా బిజీ అయిపోయింది. మొదట్లో ఫోన్లో మాట్లాడేది. తరువాత ఆమె అసిస్టెంట్లకు ఫోన్ చేసినా అవకాశం వచ్చేది కాదు.ఒకసారి మేము వెళ్లినప్పుడు మాత్రం విజయ స్టూడియోలో అప్పు చేసి పప్పుకూడు షూటింగ్‌లో ఉంది. దానిని ఆపి మాతో మాట్లాడింది.

**ఇప్పుడున్న టెక్నాలజీ అప్పుడు ఉండి ఉంటే మీతో టచ్‌లో ఉండేదా?**

జీవితంలో బిజీ అయిపోయినప్పుడు ఎంత టెక్నాలజీ అయినా కష్టమే..

**మీకు సావిత్రి లాగా అవకాశం రాలేదా?**

నాకు సావిత్రి సినిమా అవకాశం కల్పించింది. నన్ను కూడా సెలెక్టు చేశారు. కాని నేను వెళ్ల లేదు. సావిత్రికి నామీద ఎంతో కోపం వచ్చింది.

**ఎందుకు వెళ్లలేదు.**

నా భర్త " నీ ఇష్టం అన్నారు. నువ్వువెళ్తే ఫ్యామిలీ, పిల్లలు ఎలా" అన్నారు. దాంతో నేను కుటుంబమే ముఖ్యమనుకున్నాను. చివరిసారి హోటల్ మమతకు సావిత్రి పిలిపించింది. (కొమాలోకి వెళ్లే ముందు) "నువ్వు సినిమాలోకి రానందుకు నేనెంతో కోప్పడ్డాను కాని, నిన్ను చూసి ఇప్పుడు చాలా సంతోషంగా ఉందన్నది. నేను ఎన్నో కోట్లు సంపాదించాను. కావలసిన భర్త నాతో రాలేదు. నాకు కావలసినది తినలేకపోయాను వాళ్లు పెట్టింది తిన్నా.." అని బాధపడింది. నాకు అన్నీ ఉన్నాయని సంతోషించింది.

**చనిపోయినప్పుడు వెళ్లారా ?**

నేను వెళ్లలేదు. నన్ను అక్కడ గుర్తించేవారు లేరు అయితే ఆమె కోమాలో ఉన్నప్పుడు ఏమీ చేయలేక పోయాననే బాధ ఉంది.

**సావిత్రి ద్వారా మీరు నేర్చుకుందేమిటి?**

ప్రతి వారిని నమ్మటం సావిత్రి బలహీనత, ఆర్థిక క్రమశిక్షణ పాటించలేదు. అదే తనపాలిట శాపం అయ్యింది.

**చివరి దశలో సంఘటనలు ?**

హబీబుల్లా రోడ్డులోని భవనాన్ని అమ్మి దానికి ఎదురుగా షెడ్డులో ఉండేది. మేము ఏం చేయలేక పోయాం. దురదృష్టకరం. ఆకాశమంత ఎత్తు ఎదిగి అద:పాతాళానికి పడిపోయింది.

**సావిత్రిగారితో స్నేహంపై మీరెలా స్పందిస్తున్నారు ?**

ఎన్నో స్వాగతాలు, సన్మానాలు, బంగారు పతకాలు సాధించిన మహానటి బాల్యస్నేహితురాలిగా ఉండటం నా అదృష్టం.. చాలా గర్వంగా ఉంటుంది.

**సావిత్రి జీవితం గురించి ?**

నటనలో జీవించింది. జీవితంలో నటించలేకపోయింది. జీవితం గురించి ఎన్నో ఊహించుకుని, అలా జరగాలని ఆశించి, జరగకపోవడంతో విసిగిపోయింది. మంచి మనస్సు కలది ధృవతారలాగా నిలిచింది. ఎంతో మందికి సహాయం చేసింది. గుళ్లకి ఆశ్రమానికి, పేదలకు లేదనకుండా ఐశ్వర్యాన్ని పంచిపెట్టింది. (తన నటనను అందాన్ని ఎలా పంచిందో అలాగే) మహానటి సినిమా చూసిన తరువాత 3 రోజులు నేను బాధతో చలించిపోయాను.

**సావిత్రి విదేశీ ప్రదర్శనలు చేసిందా?**

4 సార్లు అమెరికా వెళ్లింది.

**చివర్లో సావిత్రికి అవకాశాలు ఇవ్వలేదా?**

ఎంతో మంది ఆమెకు నాయిక గానే చూశారు. ఆమె అభినయంతో చిన్న పాత్రలు ఇవ్వటం ఇష్టంలేదు అంతటి మహానటి అలానే చూడాలన్నది దర్శకుల ఆకాంక్ష. అంతేకాకుండా ఆమె ఆరోగ్యంకూడా సహకరించలేదు. అంతవరకే ప్రాప్తం..

**మీ జీవితం గురించి చెప్పండి...**

మా ఆయన వైకే విశ్వనాథం, ఆటోమోబైల్ ఇంజనీర్, ఈ మధ్యేకాలం చేశారు. ఇద్దరు కుమార్తెలు, ఆరుగురు మనవలు, తొమ్మండుగురు మునిమనవలు ఉన్నారు. అమెరికాలోని మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగాలు చేస్తున్న వాళ్లు ఉన్నారు. సంతృప్తికరమైన జీవితం నాది..

సావిత్రితో మీ స్నేహబంధం ఎన్నిటికీ నిలిచి ఉంటుంది.. నమస్కారమండీ.. నమస్కారం...

# ప్లాస్టిక్ నిషేధంపై ప్రత్యామ్నాయ చర్యలేవి ?

మన నాయకులు ప్రజలను నానా అవస్థలు పెట్టడంలో ఆరితేరిపోయారు. ఏది చేసినా మీ మంచికోసమే నంటూ నడ్డి విరుస్తుండటంలో మాస్టర్స్ డిగ్రీ వీరిది. ఎటువంటి ముందు జాగ్రత్త చర్యలూ తీసుకోకుండా మహారాష్ట్ర ప్రభుత్వం ప్లాస్టిక్ నిషేధాన్ని అమలు చేసింది. అయితే దానికి ముందు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకపోవడంతో వినియోగదారులు నానా అగచాట్లు పడుతున్నారు.

నల్లధనాన్ని అరికడతామంటూ అమిత్‌షా మోడీలు ఎన్నివేల కోట్లు నలుపును తెలుపు చేసుకున్నారో తెలుసు.. అదే సమయంలో జీఎస్టీ పేరుతో చిన్నా,చితకా పరిశ్రమలు మూతపడేలా చర్యలు తీసుకొని కార్పొరేట్‌లకు రెడ్ కార్పెట్లు పరిచారు.ఈ రెండు చర్యలతో నానా అగచాట్లు పడుతున్న ప్రజలకు ప్లాస్టిక్ బ్యాగులు నిషేధం పేరుతో మహారాష్ట్ర ప్రభుత్వం మరో వేటు వేసింది. ప్లాస్టిక్ వినియోగం పెరిగిన మాట వాస్తవం .. 2018 జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్లాస్టిక్ రహిత ఏడాదిగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి ప్రపంచ దేశాలకు పిలుపు నిచ్చిన విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ప్లాస్టిక్‌పై నిషేధం కూడా అత్యవసరమే కాని ప్లాస్టిక్ ను నిషేధించేముందు జూట్, కాటన్ వంటి ప్రత్యామ్నాయ సంచుల తయారీని ప్రోత్సహించాలి. వాటిని ప్రభుత్వం అందుబాటులో ఉంచాలి లేదా ప్లాస్టిక్ కారీ బ్యాగుల ఉత్పత్తి సంస్థలను కాటన్ సంచుల తయారీగా మార్చుకునేందుకు బ్యాంకు రుణాలు అందచేసి, ప్లాస్టిక్ కారీ బ్యాగుల నిషేధంపై విస్తృత ప్రచారం జరిపి ప్రజలు ముందస్తుగా కాటన్, లేదా జూట్ సంచులను ఏర్పాటు చేసుకునే అవకాశం ఇవ్వాలి. అంతేకాని రిటైలర్లు, అమ్మకందారులు, వారాంతపు సంతలు, కూరగాయల మార్కెట్లతోపాటు యాప్ ఆధారిత ఫుడ్ డెలివరీల యూనిట్లు నానా అగచాట్లు పడుతున్నాయి. ఇప్పటికిప్పుడు వీటి ప్రత్యామ్నాయం ఏమిటన్నది తీవ్రంగా వేధిస్తున్న ప్రశ్న..

రాష్ట్రవ్యాప్తంగా ప్లాస్టిక్పై నిషేధాన్ని మహారాష్ట్ర పదిరోజుల క్రిందటి నుంచి అమల్లోకి తెచ్చింది. ప్లాస్టిక్ పై నిషేధం ఆదివారం నుంచి మహారాష్ట్రలో



అమల్లోకి రాగా - తొలిరోజే నాసిక్ లో రూ.3.6 లక్షల జరిమానా వసూలు చేశారు అధికారులు. నిషేధాన్ని అతిక్రమించిన 72 మందిని పట్టుకుని ఈ జరిమానా వసూలు చేసినట్లు నాసిక్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు మీడియాకు వెల్లడించారు. 72 మంది నుంచి 350 కిలోల ప్లాస్టిక్ వస్తువులను స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. మరోవైపు ప్లాస్టిక్ వాడుతున్న బాంద్రాలోని మెక్ డోనాల్డ్ - స్టార్ బక్స్ తోపాటు మరో ఫుడ్ ఔట్ లెట్ కు రూ.5వేల చొప్పున అధికారులు ఫైన్ వేశారు. అలాగే థానేలో వందమంది నుంచి రూ.95వేలు నవీ ముంబైలో రూ.35వేలు జరిమానాగా వసూలు చేశారు. పెద్ద ఎత్తున ప్లాస్టిక్ ను సీజ్ చేశారు. అయితే ప్రజలు ఇంకా సన్నద్ధంకానందున సోమవారం వరకు వినియోగదారులపై ఎలాంటి జరిమానాలు విధించబోమని ముంబై మున్సిపల్ అధికారులు స్పష్టంచేశారు. కాగా నిషేధిత జాబితాలో క్యారీ బ్యాగులు - పెట్ బాటిళ్ల నుంచి ప్యాకేజింగ్ మెటీరియల్ - థర్మకోల్ వరకు అనేకరకాల ప్లాస్టిక్ ఉత్పత్తులు ఉన్నాయి. ఈ నిర్ణయంతో ప్రభుత్వానికి ఏటా రూ.15వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని అంచనా వేస్తున్నారు. ప్లాస్టిక్ పరిశ్రమలపై ఆధారపడి 3 లక్షలమంది జీవనం సాగిస్తుండగా తాజా నిషేధంతో వీరంతా రోడ్డున పడనున్నారు. నిషేధం కారణంగా ఉద్యోగాలు ఊడటంతోపాటు రాష్ట్ర జీడీపీపై తీవ్రంగా ప్రభావం పడుతుంది. ప్లాస్టిక్ రంగంలో బ్యాంకు రుణాలు వసూలు కాకుండాపోతాయి అని ప్లాస్టిక్ బ్యాగ్స్ ఉత్పత్తి దారుల సంఘం ప్రధాన కార్యదర్శి నీమిత్ పునమియా తెలిపారు.

ఏటా ప్రపంచవ్యాప్తంగా 50వేల కోట్ల ప్లాస్టిక్ బ్యాగుల వినియోగం జరుగుతుండగా ప్రతి నిమిషం ఒక లారీ నిండా ప్లాస్టిక్ చెత్త తయారవుతోంది. మన దేశంలో ఏటా 56లక్షల టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలు తయారవుతున్నాయంటే ప్లాస్టిక్ భూతం ఏ స్థాయిలో పర్యావరణానికి ప్రమాదకరంగా మారుతున్నదో అర్థంచేసుకోవచ్చు. ప్లాస్టిక్ వ్యర్థాలు - ఒక్కసారి వాడి పారేసే ప్లాస్టిక్ తో పెనుముప్పు వాటిల్లుతున్నది. ప్లాస్టిక్ ను అదుపు చేసేందుకు ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. కేవలం నిషేధం వంటి కఠినతరమైన నిర్ణయాలతో ప్లాస్టిక్ ను రూపుమాపటం సాధ్యమవుతుందా అంటే పూర్తిస్థాయిలో కాదనే చెప్పొచ్చు. ప్లాస్టిక్ స్థానంలో ప్రత్యామ్నాయంగా ఉపయోగించే క్లాత్ - జూట్ - పేపర్ సంచులను - కవర్లు వాడే విధంగా చైతన్యవంతుల్ని చేయడంతోపాటు ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తేవడం ద్వారా కొంతమేర ఫలితం ఉంటుందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలాగే ప్లాస్టిక్ ప్లేట్లు - ప్లాస్టిక్ గ్లాసుల స్థానంలో పేపర్ ప్లేట్లు - పేపర్ గ్లాసులను అతితక్కువ ధరకు లభ్యమయ్యేలా చొరవ తీసుకుంటే ప్లాస్టిక్ వినియోగం తగ్గుతుంది. అంతేగాని ప్రభుత్వాలు ముందస్తు చర్యలు తీసుకోకుండా హడావుడి నిర్ణయాలను అమలు చేస్తే ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతారు. బ్యాంకులో నగదు ఉంచకుండా పెద్దనోట్లు రద్దులో ప్రజలు ఎటువంటి పరిస్థితులు ఎదుర్కొన్నారో ఇప్పుడు మళ్లీ అదే పరిస్థితి తలెత్తింది.

- ఖాన్

### రైల్వేస్టేషన్లలో ప్లాస్టిక్ క్రషింగ్ మెషిన్ల ఏర్పాటు



ప్లాస్టిక్ ను అరికట్టేందుకు రైల్వేశాఖ కృషి చేస్తోంది. ఇందుకోసం ప్రధాన రైల్వేస్టేషన్లలో ప్లాస్టిక్ క్రషింగ్ మెషిన్లను ఏర్పాటు చేస్తోంది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద సిటీలోని రైల్వే స్టేషన్లలో ఈ మిషిన్లను అందుబాటులోకి తెచ్చింది. కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ కింద దక్షిణ మధ్య రైల్వే జోన్ లోని రైల్వే స్టేషన్లలో ప్లాస్టిక్ క్రషర్ యూనిట్లను ఏర్పాటు చేసింది రైల్వేశాఖ. సిటీలోని కాచిగూడ, నాంపల్లి, సికింద్రాబాద్ తో పాటు సౌత్ సెంట్రల్ రైల్వేలోని మరికొన్ని రైల్వేస్టేషన్లలో ప్లాస్టిక్ గ్రైండింగ్ మెషిన్లను ఏర్పాటు చేసింది. రైలు ప్రయాణికులు ప్రతిరోజు ట్రాక్స్, కంపార్ట్ మెంట్స్ పై వాడేసిన ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ వేయడంతో సమస్యగా మారిందంటున్నారు రైల్వే అధికారులు. ప్లాస్టిక్ వాటర్ బాటిల్స్ ని అరికట్టడానికి రైల్వేస్టేషన్లలో క్రషర్ యూనిట్స్ ఏర్పాటు చేశామన్నారు. వాడేసిన వాటర్ బాటిల్స్ ను మెషిన్ లో వేస్తేచాలు చిన్నచిన్న ముక్కలుగా చేస్తుందంటున్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ ను కరిగించే క్రషింగ్ మెషిన్లను రైల్వే స్టేషన్లలో పెట్టడం బాగుందంటున్నారు జనం. కొంతమంది కాంట్రాక్టర్లు ఖాళీ వాటర్ బాటిల్స్ లో నీరు నింపి అమ్ముతుంటారని అలాంటి వారికి కూడా చెక్ పెట్టినట్లు అవుతుందని చెబున్నారు. ప్రస్తుతానికి స్టేషన్లలో ఒకటే మెషిన్ ఉందనీ..మరిన్ని ఏర్పాటు చేయాలని కోరుతున్నారు ప్రయాణికులు.

# తల్లి దండ్రుల కలలు నెరవేర్చండి

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** తమ బిడ్డలు ఉన్నత స్థానాలు అధిరోహించాలన్న కలలతో తల్లిదండ్రులు తమ జీవితాలను త్యాగం చేస్తున్నారని, వారి కలలను సాకారం చేయవలసి బాధ్యత బిడ్డలపై ఉందని ఏపి ఎన్ ఆర్ టి డైరెక్టర్ కె శేషుబాబు ఉద్బోధించారు. ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయంలో సోమవారం ఏర్పాటైన బి.టెక్ ప్రధమ సంవత్సరం విద్యార్థుల అవగాహన కార్యక్రమంలో ఆయన గౌరవ అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల జీవితంలో ఇదొక కీలకమైన దశగా పేర్కొంటూ, చిన్న సమస్యలపై దృష్టి సారించకుండా, అన్ని అవరోధాలను అధిగమించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ పి. సత్యనారాయణన్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఉన్నత ఉద్యోగ అవకాశాలు అందుబాటులోకి రావాలన్న ఉద్దేశ్యంతో తమ విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ విద్యార్థులకు ఆర్ట్స్ అంశాలను కూడా బోధిస్తున్నట్లు తెలిపారు. అమెరికాకు చెందిన కాలిఫోర్నియ విశ్వవిద్యాలయంతో తమకు గల అవగాహన ఒప్పంద కింద గత ఏడాది ఐదుగురు విద్యార్థులు ఆ విశ్వవిద్యాలయంలో ఒక సెమిస్టర్ విద్యనభ్యసించగా, ఈ ఏడాది 10 మంది విద్యార్థులకు ఆ అవకాశం కల్పించడానికి కాలిఫోర్నియ విశ్వవిద్యాలయం అంగీకరించిందని ఆయన తెలిపారు. ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ ఏడాది బి.టెక్ లో 20 రాష్ట్రాలకు చెందిన 1020 మంది విద్యార్థులు చేరారని తెలిపారు. ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం ప్రాంగణం లో సౌర రహదారి, సముద్ర తీరంలో పవన విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడానికి ప్రణాళికలు రూపొందిస్తోందని తెలిపారు. హైడ్రోజన్ రైలు పరిశోధనలు ఇప్పటికే ప్రారంభం కాగా, చంద్రయానం పై కూడా పరిశోధనలకు తమ విశ్వవిద్యాలయం



అవగాహన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణన్

సన్నద్ధమవుతోందని ప్రొఫెసర్ నారాయణరావు తెలిపారు. కాగా విద్యార్థులకు మధ్యాహ్నం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి కార్యాలయం ముఖ్య కార్యదర్శి రాజమౌళి మాట్లాడుతూ, ప్రతి విద్యార్థి ప్రతి నిత్యం పత్రికలు చదవాలని, గ్రంధాలయాన్ని విధిగా ప్రతి రోజు సందర్శించడంతోపాటు ప్రతి రోజు నిద్రకు ముందుగా ఒక గ్రంధాన్ని పఠించాలని విద్యార్థులకు సూచించారు.

## ఎస్ ఆర్ ఎం- ఫిన్‌లాండ్ విశ్వవిద్యాలయాల మధ్య అవగాహన ఒప్పందం

SRM UNIVERSITY — AP, Amaravati



ఫిన్‌ల్యాండ్ ప్రతినిధులతో మాట్లాడుతున్న ప్రొఫెసర్ నారాయణరావు

**రాజధాని ప్రతినిధి, అమరావతి :** ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం, ఫిన్‌లాండ్ దేశానికి చెందిన కజాని యూనివర్సిటి ఆఫ్ అప్లైడ్ సైన్‌సెస్ మధ్య పరస్పర సహకారంపై అవగాహన ఒప్పందం జరిగింది. కజాని విశ్వవిద్యాలయానికి చెందిన ఒక ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ప్రెసిడెంట్ ప్రొఫెసర్ మాటి సరేన్ నాయకత్వాన ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా కజాని ప్రతినిధి బృందానికి ఎస్ ఆర్ ఎం విశ్వవిద్యాలయం గత ఏడాది కాలంలో సాధించిన ప్రగతి, ప్రస్తుతం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలను ప్రొ-వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి నారాయణ రావు పవర్‌పాయింట్ ద్వారా వివరించారు. ఇరు విశ్వవిద్యాలయాలు పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అనంతరం మూడు ప్రధాన అంశాలపై అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నాయి. 1. గేమింగ్ టెక్నాలజీ, ఇన్నోవేషన్స్, ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ వంటి రంగాల్లో ప్రత్యేక వేసవి శిక్షణ తరగతులు నిర్వహణ, 2 గేమింగ్ టెక్నాలజీలో డిగ్రీ స్థాయి కోర్సు ఏర్పాటు, అందుకు అవసరమైన సిలబస్ తయారీ, లాబ్‌ల ఏర్పాటు 3 విద్యార్థుల పరస్పర బదిలి.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/s Vastitude Media Pvt. Ltd., and Printed at M/s Jagati Publications Ltd., Sakshi Press, Survey No. 766/2, Ankireddy Palem Village, Guntur Rural, 522005, Guntur Distt. A.P. and Published at 6-45/1, Rayapudi, Thullur Mandal, Guntur Distt, Andhra Pradesh-522237. Editor: Pattan Hussain Khan, RNI NO: APTEL/2015/66622, Postal Regd No: GTR/84/2016-18, Cell 9440662699, Email : rajadhanivartalu1@gmail.com